

దావోస్ పర్యటన ద్వారా రూ.2.19 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయి


Yuvatharam Telugu Daily

RNI APTEL/2023/88231

# యువతరం

ఎడిటర్ : ఆర్. చంద్రశేఖర్ రావు

The Voice of youth

Postal Regd.No. KNL/3-77(D)/2025-2027

తెలుగు దినపత్రిక



విలేఖరులు కావలెను

రెండు తెలుగు రాష్ట్రాలలో నూతనంగా ప్రారంభించిన యువతరం తెలుగు దినపత్రిక లో పనిచేయడానికి జిల్లా ప్రతినిధులు, నియోజకవర్గ ప్రతినిధులు, మండల స్థాయి విలేఖరులు కావలెను.

సంప్రదించవలసిన నెంబర్

9989924749

7013007309



ప్రచురణ : కర్నూలు, అనంతపురం | సంపుటి : 03 | సంచిక : 238, | పేజిలు : 08, | వెల రూ. 4 రూ/ | శుక్రవారం 27- 03 - 2026


## ఇరాన్ నావికాదళ కమాండర్ అలీరెజా తంగ్సిరి మృతి



మధ్యప్రాచ్య యుద్ధంలో మరో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఇరాన్ యొక్క అత్యంత శక్తివంతమైన ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్ నావికాదళ కమాండర్ అలీరెజా తంగ్సిరి, బందర్ అబ్బాస్‌లో జరిగిన అమెరికా-ఇజ్రాయెల్ ఉమ్మడి దాడిలో మరణించినట్లు ఇజ్రాయెల్ మీడియా కథనాలు వెల్లడిస్తున్నాయి.

మధ్యప్రాచ్య యుద్ధంలో మరో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఇరాన్ యొక్క అత్యంత శక్తివంతమైన ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్ నావికాదళ కమాండర్ మిగతా 2లో

## నన్ను ఇరాన్ సుప్రీం లీడర్‌గా ఉండమన్నారు.. కానీ నేనే రిజెక్ట్ చేశా



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు.

ఇరాన్ దేశ సుప్రీం లీడర్ పదవిని తనకు ఆఫర్ చేశారని, కానీ తాను దానిని తిరస్కరించానని అన్నారు.

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇరాన్ దేశ సుప్రీం లీడర్ పదవిని తనకు ఆఫర్ చేశారని, కానీ తాను దానిని తిరస్కరించానని అన్నారు. మిగతా 2లో

## అది ఎప్పుడూ తెరిచే ఉందిగా.. అమెరికాపై పాక్ మంత్రి సెటైర్



హర్మూజ్ జలసంధిని తిరిగి తెరిపించడమే తమ లక్ష్యమని అమెరికా చేసిన ప్రకటనపై పాకిస్థాన్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ వ్యంగ్యంగా స్పందించారు.

హర్మూజ్ జలసంధిని తిరిగి తెరిపించడమే తమ లక్ష్యమని అమెరికా చేసిన ప్రకటనపై పాకిస్థాన్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ వ్యంగ్యంగా స్పందించారు. అసలు ఆ జలసంధి మిగతా 2లో

## 24 గంటల్లో పీఎన్జీ కనెక్షన్ లకు అనుమతులు ఇస్తాం.



- ఇక పైప్డ్ గ్యాస్ వాడకాన్ని ప్రోత్సహిస్తాం
- రాష్ట్రంలో వంట గ్యాస్, పెట్రోలు, డీజిల్ కొరత లేదు
- నెల రోజుల్లో లక్ష పీఎన్జీ కనెక్షన్లు లక్ష్యం
- అపార్ట్మెంట్ లు, వాణిజ్య వర్గాలు పీఎన్జీ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాలి.
- పర్యావరణ హితం,ధర తక్కువ కాబట్టి పీఎన్జీ సదుపాయంపై అవగాహన పెంచుకోవాలి.

వ్యాప్తంగా నెల రోజుల్లో లక్షకు పైగా పైప్డ్ నేచురల్ గ్యాస్ (పీఎన్జీ) కనెక్షన్లు అందించాలని లక్ష్యంగా నిర్ణయించుకున్నామని రాష్ట్ర పౌర సరఫరాలు,ఆహారం, వినియోగదారుల వ్యవహారాల శాఖామాత్యులు నాదెండ్ల మనోహర్ తెలిపారు.రాష్ట్ర మంత్రి మండలి ఆమోదించిన ముఖ్య నిర్ణయమైన పీఎన్జీ కనెక్షన్లు పెంపుపై ఏపీ సచివాలయంలో మిగతా 2లో

- మార్కాపురం జిల్లా రాయవరంలో బస్సు ప్రమాదం జరిగిన విషయం తెలిసిందే.
- ఈ ప్రమాదంలో మొత్తం 13 సజీవ దహనం కాగా చికిత్స పొందుతూ మరొకరు మృతి చెందారు.అయితే ఈ ఘటనపై గురువారం జరిగిన మంత్రివర్గ భేటీలో చర్చించారు.
- మృతులకు సంతాపం తెలిపారు. బాధిత కుటుంబాలకు సానుభూతిని వ్యక్తం చేశారు.
- బాధిత కుటుంబాలకు రూ.5 లక్షలు, క్షతగాత్రులకు రూ. 2 లక్షల చొప్పున పరిహారం ఇవ్వాలని అధికారులను సీఎం చంద్రబాబు ఆదేశించారు.
- మరోవైపు బాధితులకు అందుతున్న వైద్యంపై ఆరా తీశారు. మంత్రులు, అధికారులు పర్యవేక్షించాలని సూచించారు.
- ప్రమాదాల నివారణకు ఇలాంటి ఘటనలు పునరావృతం చూడాలని ఆర్అండ్‌బీ, రవాణా శాఖ, పోలీసు, ఆరోగ్య శాఖలకు ఆదేశించారు.
- ఘటనపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు.
- ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన గురువారం జరిగిన ఏపీ కేబినెట్ సమావేశంలో రాజధాని అమరావతికి సంబంధించి అత్యంత కీలకమైన నిర్ణయం తీసుకున్నారు.

### మార్కాపురం ప్రమాదంపై

# ఏపీ కేబినెట్ సంతాపం

**అమరావతికి చట్టబద్ధత.. క్యాబినెట్ కీలక తీర్మానం**

**మార్కాపురం బస్సు ప్రమాద బాధితులకు పరిహారం**

**రాజధానిని మార్చకుండా తీర్మానం**

**గత సర్కార్ తప్పిదాలను సరిచేస్తున్నాం: సీఎం రేవంత్**



మంత్రివర్గ భేటీలో చర్చించారు. మృతులకు సంతాపం తెలిపారు. బాధిత కుటుంబాలకు సానుభూతిని వ్యక్తం చేశారు. బాధిత కుటుంబాలకు రూ.5 లక్షలు, క్షతగాత్రులకు రూ. 2 లక్షల చొప్పున పరిహారం ఇవ్వాలని అధికారులను సీఎం చ ం ( ద బా బు

మార్కాపురం జిల్లా రాయవరంలో బస్సు ప్రమాదం జరిగిన విషయం తెలిసిందే. ఈ ప్రమాదంలో మొత్తం 13 సజీవ దహనం కాగా చికిత్స పొందుతూ మరొకరు మృతి చెందారు.అయితే ఈ ఘటనపై గురువారం జరిగిన ఆదేశించారు. మరోవైపు బాధితులకు అందుతున్న వైద్యంపై ఆరా తీశారు. మంత్రులు, అధికారులు పర్యవేక్షించాలని సూచించారు. ప్రమాదాల నివారణకు ఇలాంటి ఘటనలు పునరావృతం చూడాలని మిగతా 2లో

## 'పచ్చ పత్రికల కథనాలే బదిలీలకు ప్రామాణికమా?'



- రాష్ట్రంలో చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం పాలన అంటే పచ్చపత్రికల కట్టుకథలే అన్నట్టు వ్యవహరిస్తూ... ఐఏఎస్, ఐపీఎస్ అధికారులను వేధిస్తోందని వైఎస్సార్సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ మండిపడ్డారు.
- కూటమి ప్రభుత్వ అప్రజాస్వామిక విధానాలను ఎండగట్టారు.రాష్ట్రంలో నిఘా వ్యవస్థలు నిర్వీర్యమైపోయాయి.

రాష్ట్రంలో చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం పాలన అంటే పచ్చపత్రికల కట్టుకథలే అన్నట్టు వ్యవహరిస్తూ... ఐఏఎస్, ఐపీఎస్ అధికారులను వేధిస్తోందని వైఎస్సార్సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ మండిపడ్డారు. గురువారం.. తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వ అప్రజాస్వామిక విధానాలను ఎండగట్టారు.రాష్ట్రంలో నిఘా వ్యవస్థలు నిర్వీర్యమైపోయాయి. మిగతా 2లో

### అమరావతిపై అసెంబ్లీలో తీర్మానం అనేది

# చంద్రబాబు ఆడుతున్న డ్రామా

**రాష్ట్రాన్ని సమిధలా మారుస్తున్నారు**

- 'అమరావతి కోసం తీర్మానం అనేది బాబు డ్రామా'
- అసలు కట్టాలనే ఉద్దేశం చంద్రబాబుకు ఉందా?
- అమరావతి కోసం అసెంబ్లీలో తీర్మానం అన్నది చంద్రబాబు డ్రామా అని వైఎస్సార్‌సీపీ స్టేట్ కో-ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి విమర్శించారు.



అమరావతి కోసం అసెంబ్లీలో తీర్మానం అన్నది చంద్రబాబు డ్రామా అని వైఎస్సార్‌సీపీ స్టేట్ కో-ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి విమర్శించారు. ఇది ప్రజలను మభ్యపెట్టడానికి చేస్తున్న ఎత్తుగడ అని సజ్జల ధ్వజమెత్తారు. అమరావతి కోసం అసెంబ్లీలో మిగతా 2లో

## హైదరాబాద్‌తో పోల్చొద్దు.. బెంగళూరు స్థాయి వేరు



బెంగళూరు నగరాన్ని హైదరాబాద్‌తో పోల్చవద్దని, ఈ రెండు నగరాల మధ్య పోలిక సరికాదని కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ స్పష్టం చేశారు

ప్రపంచ టెక్ హబ్స్ జాబితాలో 6వ స్థానంలో ఉన్న బెంగళూరును, 26వ స్థానంలో ఉన్న హైదరాబాద్‌తో పోల్చడం తగదని ఆయన అన్నారు.

బెంగళూరు నగరాన్ని హైదరాబాద్‌తో పోల్చవద్దని, ఈ రెండు నగరాల మధ్య పోలిక సరికాదని కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ స్పష్టం చేశారు. మిగతా 2లో

### గత ప్రభుత్వం జల్ జీవన్ మిషన్‌ను

# పూర్తిగా నిర్వీర్యం చేసింది

**మరింత సాయం అవసరం.. కేంద్రానికి పవన్ కల్యాణ్ విజ్ఞప్తి**

- ప్రతి గ్రామంలో.. ప్రతి ఇంటికీ తాగు నీరు అందించాలన్న జల్ జీవన్ మిషన్ లక్ష్యాలను నిబద్ధతతో ముందుకు తీసుకువెళ్లేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని, అందుకు కేంద్ర ప్రభుత్వం నుంచి మరింత సహకారం అవసరం అని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా శాఖల మంత్రి పవన్ కల్యాణ్ తెలియచేశారు.
- గత ప్రభుత్వం జల్ జీవన్ మిషన్‌ను పూర్తిగా నిర్వీర్యం చేసిందనీ, వారు సమర్పించిన డీపీఆర్ రాష్ట్ర ప్రయోజనాలకు నష్టం కలిగించే విధంగా ఉందని వివరించారు.



ప్రతి గ్రామంలో.. ప్రతి ఇంటికీ తాగు నీరు అందించాలన్న జల్ జీవన్ మిషన్ లక్ష్యాలను నిబద్ధతతో ముందుకు తీసుకువెళ్లేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని, అందుకు కేంద్ర ప్రభుత్వం నుంచి మిగతా 2లో

## వడ్డెర్లకు మైనింగ్ లీజులు



- రాష్ట్రంలోని వడ్డెర సామాజికవర్గ అభ్యున్నతికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలకమైన ముందడుగు వేసింది.
- వారి కులవృత్తిని ప్రోత్సహించి, ఆర్థికంగా చేయూతనిచ్చే లక్ష్యంతో వడ్డెర కో-ఆపరేటివ్ సొసైటీలకు ప్రభుత్వ కొండ పోరంబోకు భూముల్లో మైనింగ్ లీజులు కేటాయించాలని నేడు ఏపీ క్యాబినెట్ మంత్రివర్గం నిర్ణయించింది.

రాష్ట్రంలోని వడ్డెర సామాజికవర్గ అభ్యున్నతికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలకమైన ముందడుగు వేసింది. మిగతా 2లో

- ఆర్సెలార్ మిట్టల్ స్టీల్ కంపెనీని తామే తెచ్చినట్లు చంద్రబాబు బిల్డప్
- అద్దంకి నియోజకవర్గ పార్టీ శ్రేణుల సమావేశంలో వైఎస్ జగన్ మండిపాటు
- 2022లో నా దావోస్ పర్యటనలో ఆదిత్య మిట్టల్‌తో చర్చలు
- అప్పట్లోనే స్టీల్ ప్లాంట్ ఏర్పాటుపై సూత్రప్రాయ అంగీకారం
- అప్పుడే గ్రీన్‌కోలో రూ.4800 కోట్లు మిట్టల్ పెట్టుబడులు
- ఎస్సార్ కొనుగోలు, విస్తరణ కూడా అప్పుడే
- ఆ తర్వాతే స్టీల్ ప్లాంట్ ఏర్పాటుకు ఆహ్వానం.. మూడు ప్రదేశాలు చూపిస్తే ఎన్నికలకు ముందే నక్కపల్లి ఎంపిక
- ఇవన్నీ చెప్పకుండా అంతా తన ఘనతే అనేలా క్రెడిట్ దోపిడీ చేస్తున్న చంద్రబాబు

### క్రెడిట్ చోరీ కాదు..

# క్రెడిట్ దోపిడీ

**వైఎస్ జగన్ శ్రీరామ నవమి శుభాకాంక్షలు**

**ఆ రోజులు పోయాయ్**



రాష్ట్ర ప్రజలకు వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి శ్రీరామ నవమి శుభాకాంక్షలు తెలిపారు. "సీతారాముల దీవెనలతో రాష్ట్ర ప్రజలందరికీ సకల శుభాలు కలగాలి. ఒంటిమిట్ట, భద్రాది ఆలయాలతో పాటు రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ నవమి వేడుకలను ఘనంగా జరుపుకోవాలి. సీతారాముల ఆశీస్సులతో రాష్ట్రానికి మంచి జరగాలని కోరుకుంటున్నాను" అని వైఎస్ జగన్ పేర్కొన్నారు.

ఎ నీ ౨ ,

నియోజకవర్గాల పెంపు గుడ్ న్యూస్. అసెంబ్లీ, పార్లమెంటు సీట్ల పెంపు హర్షణీయం. దీని వల్ల ఎస్టీ, మహిళలకు సీట్లు గణనీయంగా పెరుగుతాయి. అసెంబ్లీ, పార్లమెంటు మిగతా 2లో

### తిరుపతి ఎస్.ఐ.హెచ్.ఎం

## సిబ్బంది వేతన కష్టాలకు తెర..



- పర్యాటక మంత్రి కందుల దుర్గేష్ చొరవతో రూ.84 లక్షల బకాయిల విడుదల
- గత ప్రభుత్వ వైఖరితో 22 నెలలుగా నిలిచిన జీతాల సమస్య పరిష్కారంపై హర్షాతిరేకాలు
- సచివాలయంలో మంత్రి కందుల దుర్గేష్ ని కలిసి కృతజ్ఞతలు తెలిపిన టీచింగ్ మరియు నాన్-టీచింగ్ సిబ్బంది

అమరావతి:తిరుపతిలోని స్టేట్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హోటల్ మేనేజ్‌మెంట్ (ఎస్ఐహెచ్ఎం) సిబ్బంది సుదీర్ఘకాలంగా ఎదుర్కొంటున్న వేతన సమస్యకు రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, మిగతా 2లో

# గ్యాస్ డిస్ట్రిబ్యూటర్లు గ్యాస్ డెలివరీ లో అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు

**జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి**



వెల్దుర్తి మార్చి 26 యువతరం న్యూస్:గ్యాస్ డిస్ట్రిబ్యూటర్లు గ్యాస్ డెలివరీ లో అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి హెచ్చరించారు. గురువారం వెల్దుర్తి మండల కేంద్రంలోని సంపూర్ణ ఇండెన్ గ్యాస్ గోడౌన్ ను కలెక్టర్, జాయింట్ కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ ముందుగా గ్యాస్ గోడౌన్ ను పరిశీలిస్తూ ప్రతి రోజు ఎన్ని గ్యాస్ సిలిండర్ లను సరఫరా చేస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. స్టాక్ ను పరిశీలిస్తూ, 6 డొమెస్టిక్ సిలిండర్లు,11 కమర్షియల్ సిలిండర్ లు తక్కువగా ఉండడం పట్ల కలెక్టర్ గ్యాస్ ఏజెన్సీ యాజమాన్యం మీద అసహనం వ్యక్తం చేస్తూ, వెంటనే వారికి నోటీస్ లు ఇవ్వాలని కలెక్టర్ డి ఎస్ ఓ ను ఆదేశించారు. ఈ సందర్భంగా గ్యాస్ డిస్ట్రిబ్యూటర్లు గ్యాస్ డెలివరీ లో అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు.అదే విధంగా గో డౌన్ పరిధిలో నిబంధనల ప్రకారం అగ్ని మాపక భద్రతా చర్యలను పాటించకపోవడం ఏంటని ప్రశ్నిస్తూ, తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అగ్నిమాపక శాఖ అధికారిని ఆదేశించారు. గ్యాస్ డెలివరీ బాయ్ లకు జీత భత్యాలు సరిగా ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని, అప్పుడే వారు గ్యాస్ డెలివరీ చేసే ఇంటి వద్ద అధిక వసూలు చేయరని కలెక్టర్ తెలిపారు. వారికి జీత భత్యాలు ఇవ్వకపోవడం వల్ల అధిక డబ్బులు వసూలు చేస్తున్నారని, అందువల్ల పాజిటివ్ పబ్లిక్ పర్సెప్షన్ లో ప్రజల నుండి నెగెటివ్ ఫీడ్ బ్యాక్ వస్తుందని కలెక్టర్ తెలిపారు. డెలివరీ బాయ్స్ వినియోగదారుల నుండి అదనంగా డబ్బులు వసూలు చేస్తే చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. జిల్లాలో గ్యాస్ కొరత లేదని, 18 వేల సిలిండర్లు అందుబాటులో ఉన్నాయని, ప్రజలు ఆందోళన చెందవద్దని కలెక్టర్ ప్రజలకు సూచించారు. జాయింట్ కలెక్టర్ నూరుల్ కమర్ మాట్లాడుతూ ప్రజలు గ్యాస్ ను పొదుపుగా వాడుకోవాలని, డొమెస్టిక్ సిలిండర్లను వంటకు మాత్రమే ఉపయోగించుకోవాలని, గీజర్లకు, వాహనాలకు, ఇతర అవసరాలకు వాడుకోకూడదని జాయింట్ కలెక్టర్ సూచించారు. కార్యక్రమంలో కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్, డిఎస్ఓ రాజా రఘువీర్, అగ్ని మాపక శాఖ అధికారి జయసింహ, లీగల్ మెట్రాలజీ అసిస్టెంట్ కంట్రోలర్ రాముడు తదితరులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజన పథకాన్ని తనిఖీ చేసిన సౌత్ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్

**పిల్లలతో కలిసి భోజనం రుచి చూసి, నాణ్యత,పరిశుభ్రత పరిశీలన**





ఉత్తరాంధ్ర ప్రతినిధి మార్చి 26 యువతరం న్యూస్: జీవీఎంసీ 33వ వార్డు పరిధిలోని ఎం.జీ.ఎం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులకు అందిస్తున్న భోజన నాణ్యతతో పాటు పాఠశాల పరిసరాల పరిశుభ్రత, టాయిలెట్ల స్థితిని పరిశీలించారు. డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం ద్వారా అందిస్తున్న ఆహారాన్ని విద్యార్థులతో కలిసి రుచి చూశారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడి భోజన వసతులు, ఇతర సమస్యలపై వివరాలు తెలుసుకున్నారు. అలాగే పాఠశాల సిబ్బందిని అడిగి స్కూల్‌కు సంబంధించిన సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ మధ్యాహ్న భోజన పథకం విద్యార్థులకు ఎంతో మేలు చేస్తోందని, కూటమి ప్రభుత్వం పిల్లలకు పౌష్టికాహారంతో పాటు శక్తినిచ్చే ఆహారం అందిస్తున్నదని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జనసేన ఫ్లోర్ లీడర్, కార్పొరేటర్ వసంత లక్ష్మి, జనసేన వార్డు అధ్యక్షుడు రాజు, కూటమి నాయకులు చక్రవర్తి, సత్యనారాయణ, ఆళ్ల శ్రీనివాస్, ప్రభాకర్, వెంకట అప్పారావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాధికారి, స్కూల్ సిబ్బంది, అక్షయపాత్ర నిర్వాహకులు, జనసేన సౌత్ పాయింట్ ఆఫ్ కాంటాక్ట్ శివ ప్రసాద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సింహాచలం దేవస్థానం ప్రకటన రూ.5వేలు చొప్పున మంజూరు చేయాలని కోరుతూ ఈవోకు వినతి



ఉత్తరాంధ్ర ప్రతినిధి, మార్చి 26 యువతరం న్యూస్: సింహాచల దేవస్థానం స్వామి వారి కళ్యాణోత్సవం, చందనోత్సవం సందర్భంగా ప్రతి ఏటా మాదిరిగానే స్థానిక దిన, వార, పక్ష ,మాస పత్రికలకు యాడ్ విడుదల చేసి సహకరించాలని కోరుతూ దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ జె..వెంకటరావుకు లోకల్ న్యూస్ పేపర్ అసోసియేషన్(ఎల్ ఎన్ ఎ) ప్రతినిధి బృందం వినతిపత్రం అందజేశారు. ఈ మేరకు సింహాచలంలోని పరిపాలన కార్యాలయంలో గురువారం కలిసి పలు అంశాలను అయన దృష్టిలో ఉంచారు. గత సంవత్సరం కంటే ముందు రూ .5వేలు చొప్పున స్థానిక పత్రికలకు యాడ్ విడుదల చేసే వారని గత సంవత్సరం దాన్ని రూ.2500 తగ్గించారని ఆయనకు తెలిపారు .గత సంవత్సరం కంటే ముందు మాదిరిగానే రూ.5వేలు చొప్పున యాడ్ విడుదల చేసి స్థానిక పత్రికలకు సహకారం అందించాలని ఆయనను కోరారు. దీనిపై కార్య నిర్వహణ అధికారి సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో ఎల్ఎన్ఎ అధ్యక్షుడు పి. సత్యనారాయణ, ప్రతినిధులు కె.వి.ఎస్. నరసింహం, ఎం. శ్రీహరి, టి.వి.వి. సత్యనారాయణ,, ఎం ..శ్రీనివాసరావు, కోటేశ్వరరావు, బి.ఏ. నాయుడు తదితరులు పాల్గొన్నారు.


## గ్రామ ప్రజల సమక్షంలో కొత్త సెక్రటరీకి శుభాకాంక్షలు

**గ్రామ అభివృద్ధికి కలిసి పనిచేద్దామని సర్పంచ్ శంకర్ పిలుపు**



నాగర్ కర్నూల్ ప్రతినిధి మార్చి 27 యువతరం న్యూస్: నాగర్ కర్నూల్ జిల్లా లింగాల మండలం పద్మనపల్లి గ్రామానికి నూతనంగా నియమితులైన గ్రామ సెక్రటరీ జమల్ ని గ్రామ సర్పంచ్ శంకర్ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొని కొత్త సెక్రటరీకి శుభాకాంక్షలు తెలియజేశారు. పూలమాలలు వేసి, శాలువాతో సత్కరించి, స్మారకంగా అభినందనలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాట్లాడిన సర్పంచ్ శంకర్ గ్రామ అభివృద్ధి కోసం అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామ ప్రజలు అందరూ కలిసికట్టుగా పనిచేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. గ్రామంలో మౌలిక వసతుల అభివృద్ధి, పారిశుద్ధ్యం, తాగునీటి సరఫరా, రహదారుల అభివృద్ధి వంటి అంశాల్లో కొత్త సెక్రటరీ కీలక పాత్ర పోషిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. నూతన సెక్రటరీ జమల్ గారు మాట్లాడుతూ, గ్రామ ప్రజల సహకారంతో ప్రభుత్వ పథకాలను సమర్థంగా అమలు చేస్తూ గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లడానికి కృషి చేస్తానని తెలిపారు. ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు ఎప్పుడూ అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు. ఈ సన్మాన కార్యక్రమంలో డిప్యూటీ సర్పంచ్ దేవి వెంకటరామ్, వార్డు మెంబర్ చందు, చిత్ర సేనా రెడ్డి, మహేష్, రాజు, శంకర్ దేవుడు, శ్రీకాంత్, దస్తగిరి తదితరులు పాల్గొన్నారు. గ్రామ ప్రజలు కూడా పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ



దేవనకొండ మార్చి 26 యువతరం న్యూస్: సహాయనిధి ద్వారా మంజూరైన చెక్కులను ఆలూరు టిడిపి ఇన్చార్జ్ వైకుంఠం జ్యోతి గురువారం పంపిణీ చేశారు. దేవనకొండ మండల వ్యాప్తంగా 21 మందికి మంజూరైన రూ. 1020744 రూపాయల చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం నిరుపేదలను సీఎం సహాయనిధి ద్వారా ఆర్థికంగా ఆదుకుంటోందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల కన్వీనర్ విజయ భాస్కర్ గౌడ్, సొసైటీ చైర్మన్ రాజశేఖర్ గౌడ్, మాజీ ఎంపిటిసి ఆకుల వీరేష్, కప్పట్రాళ్ల మల్లికార్జున, బూత్ ఇన్చార్జ్ మురళి, బూత్ కో కన్వీనర్ కుక్కల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## సి.సి.రోడ్డుకు భూమి పూజ ప్రారంభించిన టిడిపి

**మిట్టకందాల మాజీ సర్పంచ్ జి.హరిప్రసాద్ యాదవ్**



పాములపాడు మార్చి 26 యువతరం న్యూస్: పాములపాడు మండలంలోని, మిట్టకందాల గ్రామంలో ఉన్న శివాలయం నుండి మెయిన్ రోడ్ వరకు వేసే సి.సి. రోడ్డుకు తెలుగుదేశం పార్టీ మండల ప్రధాన కార్యదర్శి ఱ మాజీ గ్రామ సర్పంచ్ జి.హరి ప్రసాద్ యాదవ్ నాయకులతో కలిసి భూమి పూజ చేసి, పనులను ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా మిట్టకందాల గ్రామ మాజీ సర్పంచ్ ఱ టిడిపి మండల ప్రధాన కార్యదర్శి జి.హరిప్రసాద్ యాదవ్ మాట్లాడుతూ మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రభుత్వంలోనే గ్రామాలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతాయన్నారు. నంద్యాల పార్లమెంట్ టిడిపి ఇన్చార్జ్ మాండ్ర.శివానందరెడ్డి, ఎమ్మెల్యే గిత్త.జయసూర్య ల సహకారంతో దాదాపు 45 లక్షల వ్యయంతో, 7 సీ.సీ.రోడ్లను వేయడం జరుగుతుందన్నారు. గ్రామాభివృద్ధిలో అందరితో కలిసి పనిచేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి బూత్ ఇన్చార్జి ఎల్.శివరాముడు, నాయకులు ఎల్.సురేష్, దేవరాజు, కే.శీను, ఎల్.అఖిల్, కృష్ణన్న, వడ్డే మధు, గౌండ మద్దిలేటి, హరి ప్రసాద్, శీను, వెంకటేశ్వర్లు, నాగన్న, తదితరులు పాల్గొనడం జరిగింది.

## టేకులగూడెంలో ఉచిత వైద్య శిబిరం

**డాక్టర్ తరుణ్**



ములుగు ప్రతినిధి మార్చి 26 యువతరం న్యూస్: గురువారం పేరూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని టేకులగూడెం గ్రామంలో సర్పంచ్ సిహెచ్ బాలకృష్ణ సమక్షంలో డాక్టర్ తరుణ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం జరిగినది, ఈ శిబిరం నందు ఏడుగురు గర్భవతులకు పరీక్షలు చేసి తగు సలహాలు సూచనలు ఇవ్వడం తెలిపారు,గుండె సమస్య ఉన్న చిన్నారి యొక్క రిపోర్ట్స్ పరిశీలించి తగు సూచనలు ఇవ్వడం జరిగినది షుగర్, బిపి వ్యాధిగ్రస్తులను పరిశీలించి బిపి ఎక్కువగా ఉండుట గమనించి బీపీ తక్కువగా ఉండుటకు చేయవలసిన పనుల గురించి తీసుకోవలసిన ఆహారం గురించి తెలియజేయడం జరిగినది, క్రమక్రమంగా ఎండ తీవ్రత ఎక్కువగా ఉండుట వలన వడదెబ్బకు గురయ్యే అవకాశాలు ఉన్నందున గర్భవతులు దీర్ఘకాలిక వ్యాధులు ఉన్నవాళ్లు చిన్నపిల్లలు సాధ్యమైనంత వరకు ఉదయం పది గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు ఈ ఎండలోకి వెళ్లకుండా ఉండవలసిందిగా తెలియజేయడం జరిగినది, అలాగే పలుసటి వస్త్రాలు ధరించవలెను, ద్రవరూప ఆహార పదార్థాలు ఎక్కువ తీసుకోవాల్సిందిగా తెలియజేశారు, ఈ కార్యక్రమంలో టేకులగూడెం సర్పంచ్ సిడం బాలకృష్ణ, డాక్టర్ తరుణ్, హెచ్ ఈ ఓ వేణుగోపాలకృష్ణ, ఫార్మసీ ఆఫీసర్ యాలం సతీష్, హెచ్ ఏ తిరుపతి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## గిరిజన ఆశ్రమ పాఠశాల ఏర్పాటు చేయాలి

**70 గ్రామాల ప్రజలు డిమాండ్**



అనకాపల్లి ప్రతినిధి మార్చ్ 26 యువత న్యూస్: అనకాపల్లి జిల్లా రావికమతం మండలం చీమలపాడు పంచాయతీ జడ్. జోగంపేటలో గిరిజన ఆశ్రమ పాఠశాల ఏర్పాటు చేయాలని చేయాలని పాఠశాల ల విద్యార్థుల తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు. అజయపురం విద్యార్థి తల్లిదండ్రులు చేతుల జోడించి ప్రభుత్వాన్ని వేడుకోవడం జరిగింది. అనకాపల్లి జిల్లా చోడవరం నియోజకవర్గం పరిధిలో రావికమతం. చీమలపాడు పంచాయతీ జెడ్ జోగంపేట ఎంపీపీ ఎలిమెంటరీ స్కూల్ ఉంది . ఈ గ్రామం చుట్టూ పది గ్రామస్తులు ఈ జోగంపేట స్కూల్లోనే చదువుకుంటున్నారు. రోలుగుంట మండలాల పరిధిలో 70 గ్రామాలు 10 వేలు మంది గిరిజనులు జీవనం సాగిస్తూ ఉన్నారు. చోడవరం నియోజకవర్గం పరిధిలో ఒక గిరిజన ఆశ్రమ పాఠశాల కూడా లేదు. సుధీర్ ప్రాంతాల నుండి సాంఘిక సంక్షేమ. బిసి సంక్షేమ శాఖ హాస్టల్ లో జాయినింగ్ అవుతున్నారు. ఇవి మండల కేంద్రాల్లో ఉన్నాయి. వీటిలో కనీస సౌకర్యాలు కూడా లేవు. అత్యధిక గిరిజనులు నివాసం ఉంటున్నటువంటి రావికమతం మండలంలో చీమలపాడు పంచాయతీ పరిధిలో జడ్జ్ జోగంపేట ఎంపీపీ స్కూల్లో.120 పిల్లలు చదువుకుంటున్నారు. దీన్ని గిరిజన ఆశ్రమ పాఠశాలకు అప్డేట్ చేయాలని. జిల్లా కలెక్టర్ గారు ప్రత్యేక చొరవ తీసుకోవాలని. కలెక్టర్ ని చేతులు జోడించి మొర పెట్టుకోవడం జరుగుతుంది. ఈ కార్యక్రమానికి గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు పాంగి చంద్రయ్య మరియు పాంగి చంపావతి. వంతల ఐలమ్మ సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు కే గోవిందరావు తదితరులు పాల్గొన్నారు.

## అబ్జర్వేషన్ హోమ్ ఫర్ బాయ్స్, ఆకస్మికంగా తనిఖీ చేసిన కార్యదర్శి బి. లీలా వెంకట శేషాద్రి



కర్నూలు ప్రతినిధి మార్చి 26 యువతరం న్యూస్: జిల్లా న్యాయ సేవాధికార సంస్థ అధ్యక్షులు మరియు జిల్లా ప్రధాన న్యాయ మూర్తి జి. కబర్ధి సూచనల మేరకు కార్యదర్శి బి.లీలా వెంకట శేషాద్రి గురువారం కర్నూలు నందు గల అబ్జర్వేషన్ హోమ్ ఫర్ బాయ్స్ ను తనిఖీ చేశారు. కార్యాలయాలకు సంబందించిన రిజిస్టర్ లను పరిశీలించి పిల్లలకు అందిస్తున్న ఆహారం,వసతి సదుపాయాలను తనిఖీ చేశారు. అక్కడ ఉన్న పిల్లలకు ఎవరికైనా న్యాయ వాది లేకుంటే ఉచిత న్యాయ వాదిని నియమించి వారి కేసులను పరిష్కరిస్తామని తెలిపారు. ఈ సదస్సులో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి చట్టంతో వివేదించబడిన బాలలకు సంబందించిన చట్టాలను, ఉచిత న్యాయ సహాయమును గురించి తెలియజేశారు. పిల్లలు లీగల్ సర్వీసెస్ ఆక్ట్ 1987 ద్వారా ఉచిత న్యాయ సహాయంను పొందుటకు అర్హులని తెలిపారు. అనంతరం ఆ కాంపౌండ్ లోనే గల జువెనైల్ జస్టిస్ బోర్డు ఆఫీస్ మరియు చైల్డ్ వెల్ఫేర్ కమిటీ కార్యాలయంలను సందర్శించి రిజిస్టర్లను పరిశీలించారు. చైల్డ్ వెల్ఫేర్ కమిటీ వారు పిల్లల పట్ల తీసుకుంటున్న చర్యలను గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో అబ్జర్వేషన్ హోమ్ సూపరింటెండెంట్ హుస్సేన్ బాష, సిడబ్ల్యూసీ చైర్మన్ జుబేదాబేగం మరియు మెంబెర్స్ ఆయా సంబంధిత సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి కింజారపు అచ్చంనాయుడు కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ధర్మవరం మన్నె సుబ్బారెడ్డి



డోన్ ప్రతినిధి మార్చి 26 యువతరం న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయ,సహకార మరియు మార్కెటింగ్ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడుకి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిజేస్తూ మీ దూరదృష్టి నాయకత్వంలో రైతాంగం మరింత బలోపేతం కావాలని రాష్ట్ర వ్యవసాయ రంగం అభివృద్ధి పథంలో దూసుకెళ్లాలని మనసారా కోరుకుంటూ మీకు ఆయురారోగ్యాలు ఆనందం,అపార విజయాలు చేకూరాలని ఆకాంక్షిస్తున్నాం అని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సీడ్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ధర్మవరం మన్నె సుబ్బారెడ్డి తెలిపారు.

## డోన్ లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం ఎన్నికలు ఏకగ్రీవం



డోన్ ప్రతినిధి మార్చి 26 యువతరం న్యూస్: డోన్ ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం డోన్ తాలూకా ఎన్నికలు గురువారం ఏరియా హాస్పిటల్ లోని ఏ పి జీ ఈ ఏ కార్యాలయం ఎన్నికలు జరిగాయి. కే చంద్రశేఖర్ పానెల్ లోని కార్యవర్గం సభ్యులు ప్రెసిడెంట్ గా కే చంద్రశేఖర్, అసోసియేట్ ప్రెసిడెంట్ గా ఇ చెన్నయ్య, సెక్రెటరీ గా కే సునీల్, ట్రేసరర్ గా కే.సురేష్ బాబు వైస్ ప్రెసిడెంట్లు గా ఎస్ శంషాద్ బేగం, రాఘవేంద్ర గౌడ్,నవ్యభారతి,విజయభారతి,తిపామ్మ, సెక్రెటరీ గా రామచంద్రారెడ్డి,ఆర్గనైజింగ్ సెక్రెటరీ పి.రాజేష్ ఏకగ్రీవం గా ఎన్నికయ్యారు.మహిళా విభాగం ఎన్నికలు కూడా జరిగినాయి.మహిళా విభాగం అధ్యక్షులు గా ఐ రాజేశ్వరి,సెక్రెటరీ గా వి. అరుణకుమారి వైస్ ప్రెసిడెంట్ గా శకుంతల,పి సుజాత,రాధమ్మ,బి శోభారాణి,ఎస్.సుజాత, సెక్రెటరీ లు గా పెద్దక్క,పరమేశ్వరి ఎన్నికయ్యారు.ఈ ఎన్నకలకు నంద్యాల జిల్లా చైర్మన్ నాగేంద్రప్ప,ఎలక్షన్ ఆఫీసర్ గా శ్రీహరి, అసిస్టెంట్ ఎలక్షన్ ఆఫీసర్ గా పి.వెంకట చక్రధర్,జిల్లాల నాయకులు బి శ్రీనివాసులు ఈ కార్యక్రమంలో ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సింహాద్రి అప్పన్నకు ముత్యాల తలంబ్రాల సమర్పణ

**దాత బోకం శ్రీనివాస్ భక్తిశ్రద్ధకు ప్రత్యేక గుర్తింపు**



ఉత్తరాంధ్ర ప్రతినిధి మార్చి 26 యువతరం న్యూస్: శ్రీ వరాహ లక్ష్మీనరసింహ స్వామి వారి దేవస్థానం సింహాచలంలో భక్తి వాతావరణం మరింత ఉత్సాహంగా మారింది. రాబోయే సింహాద్రి అప్పన్న స్వామి వారి వార్షిక తిరుకళ్యాణ మహోత్సవాన్ని పురస్కరించుకుని దాత బోకం శ్రీనివాస్ తన ప్రత్యేక భక్తిశ్రద్ధను చాటుకున్నారు. మార్చి 29న నిర్వహించనున్న తిరుకళ్యాణ మహోత్సవం నేపథ్యంలో, బోకం శ్రీనివాస్ స్వయంగా 3 కిలోల ముత్యాల తలంబ్రాలను దేవస్థానానికి సమర్పించడం విశేషం. ఈ ముత్యాల తలంబ్రాలను దేవస్థానం కార్యనిర్వాహణాధికారి జల్లేపల్లి వెంకట్రావుకు అందజేస్తూ, స్వామివారిపై తనకు ఉన్న విశ్వాసం, భక్తిని ప్రతిబింబించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన అర్చకులు శ్రీనివాసాచార్యులు, సహాయ కార్యనిర్వాహణాధికారి కె. తిరుమలేశ్వరరావు తదితరులు పాల్గొని, దాత సేవను అభినందించారు. అనంతరం బోకం శ్రీనివాస్‌కు స్వామివారి దర్శనం కల్పించడంతో పాటు వేదమంత్రాలతో ఆశీర్వచనం అందజేశారు. అధికారులు స్వామివారి ప్రసాదం, శేషవస్త్రాలను అందజేసి ఘనంగా సత్కరించారు. బోకం శ్రీనివాస్ చేసిన ఈ సేవ సాధారణ విరాళంగా కాకుండా, ఆధ్యాత్మిక నిబద్ధతకు ప్రతీకగా నిలుస్తోంది. ముత్యాల తలంబ్రాలు సమర్పించడం అనేది అరుదైన, విలువైన సంప్రదాయం. ఇది దేవుడికి శ్రేష్ఠమైన కానుకగా భావించబడటంతో పాటు, మహోత్సవాల వైభవాన్ని పెంచుతుంది. భక్తులలో ఇలాంటి సేవాభావం పెరుగుతుండటం దేవస్థానాల పట్ల విశ్వాసం ఎంతగా ఉందో తెలియజేస్తుంది. ముఖ్యంగా సింహాద్రి అప్పన్న తిరుకళ్యాణం వంటి మహోత్సవాల సందర్భంగా బోకం శ్రీనివాస్ వంటి దాతల పాత్ర మరింత ప్రాముఖ్యతను సంతరించుకుంటుంది.

## వైజాగ్‌లో గ్యాస్ కొరత

**కర్రలే మితి**

**నూడిల్స్ షాప్ యజమాని వినూత్న ప్రయత్నం**



ఉత్తరాంధ్ర ప్రతినిధి మార్చ్ 26యువతరం న్యూస్: వైజాగ్ నగరంలోని ఒక నూడిల్స్ షాప్‌లో గ్యాస్ లభ్యత సమస్యను ఎదుర్కొంటున్న వ్యాపారి ఒక వినూత్న మార్గం ఆవిష్కరించాడు. గ్యాస్ సిలిండర్ లేకపోవడంతో, షాప్ యజమాని పెద్ద కర్రలపై నూడిల్స్‌ను వేడి చేయడం ప్రారంభించారు. ఈ పద్ధతిలో నూడిల్స్ తయారు చేయడం వలన, గ్యాస్ నష్టపోకుండా వ్యాపారం కొనసాగించగలిగారు. షాప్‌లో కర్మగతంగా తపనతో పని చేస్తూ, కస్టమర్లకు వేడి, రుచికరమైన నూడిల్స్ అందిస్తూ వ్యాపారం కొనసాగించడం విశేషం. నూడిల్స్ షాప్ యజమాని మాట్లాడుతూ, "గ్యాస్ సమస్య కారణంగా వ్యాపారం నిలిచిపోకుండా ఉండేందుకు ఈ పద్ధతిని అనుసరించాం. కస్టమర్ల స్పందన బాగుంది, రుచి తగ్గనట్లుగా చూడటం ముఖ్యం" అని చెప్పారు. ఇలాంటివి ప్రాదేశికంగా వ్యాపార పునరుద్ధరణ సామర్థ్యం చూపిస్తూ, చిన్న వ్యాపారులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించుకునే సృజనాత్మకతకు ఉదాహరణగా నిలుస్తున్నాయి.

## విద్యార్థులకు యూనిఫామ్ అందజేసిన సర్పంచ్ భరత్



ములుగు ప్రతినిధి మార్చి 26 యువతరం న్యూస్: ములుగు జిల్లావాజేడు మండలం గుమ్మడిదొడ్డి గ్రామం లో అంగన్వాడీ మినీ పాఠశాలలో విద్యార్థులకు సర్పంచ్భరత్ కుమార్ చేతుల మీదుగా యూనిఫామ్ అందజేశారు,ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్లు, అంగన్వాడీ ఆయమ్మ, గ్రామ పెద్దలు, తదితరుకు పాల్గొన్నారు.

## సీసీ రోడ్లు శంకుస్థాపన చేసిన సర్పంచ్ భరత్ కుమార్



ములుగు ప్రతినిధి మార్చి 26 యువతరం న్యూస్: ములుగు జిల్లా వాజేడు మండలం గుమ్మడిదొడ్డి గ్రామంలో కేంద్ర ప్రభుత్వం నిధులతోసీసీ రోడ్లు శంకుస్థాపన చేసిన గుమ్మడిదొడ్డి గ్రామ సర్పంచ్ బో దేబోయిన భరత్ కుమార్, వాజేడు మండలం గుమ్మడిదొడ్డి గ్రామ గుమ్మడిదొడ్డి గ్రామపంచాయతీ పరిధిలోని నూతనంగా నిర్మించనున్న సిమెంటు రోడ్ల పనులకు గురువారం ఘనంగా శంకుస్థాపన జరిగింది స్థానిక సర్పంచ్ బో దేబోయిన భరత్ కుమార్ కొబ్బరికాయ కొట్టి ఈ పనులను అధికారికంగా ప్రారంభించారు, ఉపాధి హామీ పథకం నిధుల నుండి సుమారు 5 లక్షల రూపాయల వ్యయంతో ఈ రోడ్లను నిర్మిస్తున్నారు,ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి కాకర్లపూడి విక్రాంత్ ఉపసర్పంచ్ బండారి రాజశ్రీ వార్డు వార్డ మెంబర్లు ఇర్ప లక్ష్మయ్య బొదేబోయిన సాగారిక కాంగ్రెస్ నాయకులు ఎట్టి లక్ష్మయ్య బోదేబోయిన సూర్యనారాయణ కారం ఆనంద్ మోడెం జనార్ధన్ జజ్జరి సుబ్బయ్య జజ్జరి రాజబాబు కారం అరుణ్,కాళీ కృష్ణ కళ్యాణ్ బాబు నల్లబోయిన సాయన్న మోడం సత్యం చెన్నం ఎల్లయ్య యూత్ సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## భద్రాచలం బార్ అధ్యక్షులుగా ఎన్నికైన కొడాలి శ్రీనివాస్



ములుగు ప్రతినిధి మార్చి 26 యువతరం న్యూస్: భద్రాచలం బార్ అధ్యక్షులుగా ఎన్నికైన కొడాలి శ్రీనివాస్ కి శుభాకాంక్షలు తెలియజేసిన విబిఎస్ రాష్ట్ర అధ్యక్షులు, భద్రాచలం బార్ అసోసియేషన్ నూతన అధ్యక్షులుగా భారీ మెజార్టీతో ఎన్నికైన కొడాలి శ్రీనివాస్ అద్వకేట్ కి శుభాకాంక్షలు తెలియజేసిన తెలంగాణ వీబిఎస్ రాష్ట్ర అధ్యక్షులు డర్ర దామోదర్, ఈనాడు రిపోర్టర్ నరసింహాచారి, కలిసి పుష్పగుచ్చం ఇచ్చి శుభాకాంక్షలు తెలియజేశారు.

## ప్రజల అండగా సీఎం రిలీఫ్ ఫండ్






ఆస్పరి మార్చ్ 26 యువతరం న్యూస్: ఆలూరు నియోజకవర్గం ఇంచార్జ్ వైకుంఠం జ్యోతి మేడం గారికి అభినందనలు ఆస్పరి మండలం బనగానూరు గ్రామం నందు ఉన్నటువంటి మరువని లక్ష్మీ / మురువని చిన్న రంగన్న అనే మహిళకు సీఎం సహాయ అనేది లబ్ధి పొందడం సంతోషమని హర్షం వ్యక్తం చేశారు ఇందుకుగాను కూటమి ప్రభుత్వమునకు నారా చంద్రబాబు నాయుడు గారికి మరియు ఆలు ఇంచార్జ్ అయినటువంటి జ్యోతి గారికి గ్రామం తరపునుంచి ఎంపీటీసీ పి హనుమంత రెడ్డి మరియు టిడిపి సీనియర్ నాయకుడు మురువని చిన్న రంగన్న గ్రామం తరపు నుంచి అభినందనలు తెలియజేశారు.

## విజయవంతమైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

### ఆలూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ విజయవంతమైన అడుగు






ఆస్పరి మార్చ్ 26 యువతరం న్యూస్: ఆలూరు నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి శ్రీమతి వైకుంఠం జ్యోతి నేతృత్వంలో ఆలూరు ఆర్ ఆ బి గెస్ట్ హౌస్నందు జరిగిన సీఎం రిలీఫ్ ఫండ్ (సీఎంర్ఫ ) చెక్కుల పంపిణీ కార్యక్రమం అత్యంత ఘనంగా, విజయవంతంగా ముగిసింది. లబ్ధిదారులకు భరోసా అనారోగ్యంతో ఇబ్బంది పడి, ఆర్థిక సాయం కోసం ఎదురుచూస్తున్న పలువురు లబ్ధిదారులకు జ్యోతి చేతుల మీదుగా చెక్కులను అందజేయడం జరిగింది. ప్రజా సేవలో ముందుండాలి పేదల సంక్షేమమే ధ్యేయంగా తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఈ సందర్భంగా వారు ఆశాభావం వ్యక్తం చేశారు.భారీ స్పందన ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ముఖ్య నాయకులు, కార్యకర్తలు మరియు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమానికి విచ్చేసి విజయవంతం చేసిన ప్రతి ఒక్క కార్యకర్తకు, నాయకులకు మరియు ప్రజలకు పేరుపేరునా ధన్యవాదాలు.

## చోడవరంలో పారిశుద్ధ్య సమస్య ను పరిష్కరించండి



రైతు కూలి సంఘం (ఆంధ్ర ప్రదేశ్) జిల్లా కార్యదర్శి కోన మోహన్ రావు






అనకాపల్లి ప్రతినిధి మార్చ్ 26 యువతరం న్యూస్: అనకాపల్లి జిల్లా చోడవరం నియోజకవర్గ హెడ్ క్వార్టర్ అయినటువంటి చోడవరం పంచాయతీ లో పారిశుధ్య సమస్య పట్ల అధికారులు, ప్రజా ప్రతినిధులు తీవ్ర నిర్లక్ష్య వైఖరితో ఉన్నారని రైతు కూలీ సంఘం (ఆంధ్రప్రదేశ్) జిల్లా కార్యదర్శి కోన మోహన్ ఒక నిరసన ప్రదర్శన ద్వారా తెలియపరిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్రైనేజీ కాలువల్లో పూడికలు తీయించి, ఆక్రమణలు తొలగించి పునర్నిర్మాణం చేపట్టాలని,చోడవరం మెయిన్ రోడ్ ను ఆనుకొని గవర్నమెంట్ హై స్కూల్ నుండి అంకు పాలెం ఆర్చి, పాత చెరువు వరకు ఉన్న ప్రధాన డ్రైనేజీ కాలువను నెల రోజుల క్రితం పూడుకు పోయిందని, పునర్నిర్మాణం చేస్తామని చెప్పి, అధికారులు ఓపెన్ చేసి. నేటికి కూడా అది అలాగే ఉందని దీనివలన డ్రైనేజీ నిల్వ ఉండిపోయి,రోడ్లపై పొంగుతున్నాయనీ,స్థానిక ప్రజలు, వ్యాపారస్తులు తీవ్ర దుర్వాసనతో ఇబ్బందులు పడుతున్నారు. అలాగే మురుగు నీరు అంతా అంకుపాలెం రహదారిలో ప్రవహించి, ప్రయాణికులకు, ప్రజలకు తీవ్ర సమస్యగా మారింది. చోడవరం మేజర్ పంచాయతీలో పన్నులు చెల్లిస్తున్న ప్రజలు కనీస పాటి సౌకర్యాలకు కూడా నోచుకోక పోవడం సిగ్గు చేటు గా ఉందని ఆయన ఈ సందర్భంగా ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు, ప్రతినిధులు స్పందించి, తక్షణమే పూడికలు తొలగించి, పునర్నిర్మాణ చర్యలు చేపట్టాలని రైతు కూలీ సంఘం గా డిమాండ్ చేశారు. ఈ సమస్యపై స్థానిక పంచాయతీ ఈవో కు, ఎం డి ఓ కార్యాలయాల్లో వినతిపత్రం ఇవ్వడం . ఈ కార్యక్రమంలో భాస్కర్, మహిళా కార్యకర్త గౌరీ తదితరులు పాల్గొన్నారు.

## చంద్రన్నతో చేనేత జీవితాల్లో వెలుగులు

### పోతుల లక్ష్మీ నరసింహులు ఆంధ్రప్రదేశ్ పద్మశాలి కార్పొరేషన్ డైరెక్టర్



అనంతపురం మార్చి 26 యువతరం న్యూస్: కూటమి ప్రభుత్వం ఏప్రిల్ 1 తేదీ నుండి హ్యాండ్ లూమ్స్ కు 200 యూనిట్స్, పవర్ లూమ్స్ కు 500 యూనిట్స్ ఉచిత విద్యుత్తు అమలు నారా చంద్రబాబు నాయుడు, నారా లోకేష్ చేనేత జీవితాల్లో వెలుగులు నింపారని ఆంధ్రప్రదేశ్ పద్మశాలి కార్పొరేషన్ డైరెక్టర్ పోతుల లక్ష్మీనరసింహులు అన్నారు. బుధవారం స్థానిక సిండికేట్ నగర్ ప్రాంతంలో పద్మశాలి డైరెక్టర్ పోతుల లక్ష్మీనరసింహులు చేనేత కళాకారులు దేవరకొండ రామాంజినేయులు, మహేష్, అఖిలాష్, మెటీకల రామకృష్ణ ఇళ్లకు వెళ్లి కూటమి ప్రభుత్వం ఏప్రిల్ 1 తేదీ నుండి హ్యాండ్లూమ్ కు 200 యూనిట్లు, పవర్ లూమ్స్ కు 500 యూనిట్లు ఉచిత విద్యుత్తు అందిస్తున్నదని, చేతి మగ్గాలు నేసే నేతన్నలకు నెలకు సుమారు పన్నెండు వందల రూపాయలు, మర మగ్గాలా నేతన్నలకు నెలకు ఐదు వేల రూపాయలు వరకు లబ్ధి చేకూరుతున్నదని చేనేత కళాకారులకు, కుటుంబ సభ్యులకు తెలియజేయడం జరిగింది. నారా లోకేష్ యువ గళం పాదయాత్రలో నేతన్నల కష్టాలను చూసి అధికారంలోకి రాగానే కూటమి ప్రభుత్వం ఉచిత విద్యుత్తును అందిస్తామని హామీ ఇచ్చి,నేడు అమలులోకి తీసుకురావడం అభినందనీయమని కొనియాడారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చేనేతల జీవితాలలో వెలుగులు నింపడానికి కృషి చేయడం సంతోషమని, చేనేత కుటుంబాలు హర్షం వ్యక్తం చేశారు. చేనేత, జౌలీ శాఖ మంత్రి సవిత శాసనసభ సమావేశాల్లోను,అనేక కార్యక్రమాల్లో ఆప్కో ద్వారా దుకాణాలు ఏర్పాటు చేయించి, వస్త్రాలను అమ్మకాలు జరపడం తద్వారా చేనేత వస్త్రాల ధరింపు ఆవశ్యకతను తెలిపిన మంత్రివర్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బడ్జెట్ సమావేశాల సందర్భంగా అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అనంతపురం జిల్లా కేంద్రంలో టెక్స్ టైల్ పార్కును ఏర్పాటుకు కృషి చేయాలని, కూటమి ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లడం జరిగిందని తెలిపారు. రాష్ట్రంలో చేనేత వృత్తిపైన ఆధారపడినటువంటి కుటుంబాలకు ఉచిత విద్యుత్తును అందించడం వారి జీవితాల్లో చీకటిని దూరం చేసి వెలుగును నింపినందుకు చేనేత కుటుంబాలు కూటమి ప్రభుత్వానికి,నారా చంద్రబాబు నాయుడు, నారా లోకేష్,పరిటాల సునీత గారికి ధన్యవాదాలు తెలియజేయడం ఆనందాన్నిచ్చిందని పోతుల లక్ష్మీనరసింహులు అన్నారు. ఈ కార్యక్రమంలో సిండికేట్ నగర్ తెలుగుదేశం పార్టీ నాయకులు పుత్త ఎర్రిస్వామి హాజరయ్యారు.

## బావ చేతిలోనే బాలుడి ప్రాణాలు

### బండరాళ్లతో కొట్టి హేమచంద్ర హత్య









యాడికి మార్చి 26 యువతరం న్యూస్: అనంతపురంజిల్లా యాడికి మండలం కోనుప్పలపాడు గ్రామంలో హృదయ విదారక ఘటన చోటుచేసుకుంది. కిడ్నాప్కు గురైన చిన్నారి హేమచంద్ర (7)ను బండరాళ్లతో కొట్టి దారుణంగా హత్య చేసిన సంఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. గ్రామానికి చెందిన బోయ గోవిందు, లక్ష్మీకాంతమ్మ దంపతులకు ముగ్గురు కుమార్తెలతో పాటు ఒక కుమారుడు హేమచంద్ర ఉన్నాడు. హేమచంద్ర యాడికిలోని ఒక ప్రైవేట్ పాఠశాలలో యూకేజీ చదువుతున్నాడు. బుధవారం ఉదయం సాధారణంగా స్కూల్ బస్సులో పాఠశాలకు వెళ్లిన హేమచంద్ర, తిరిగి వస్తున్న సమయంలో అతని బావ అయిన సర్వేష్ కిడ్నాప్ చేసినట్లు సమాచారం. అనంతరం చిన్నారిని కుందనకోట -- చింతలాయపల్లి కొండల ప్రాంతానికి తీసుకెళ్లి బండరాళ్లతో కొట్టి హత్య చేసినట్లు తెలిసింది. నిందితుడు సర్వేష్ యాడికి మండలం నిట్టూరు గ్రామానికి చెందినవాడు. ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు వెంటనే చర్యలు తీసుకుని నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. ఈ ఘటనతో కోనుప్పలపాడు గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. చిన్నారి మృతితో కుటుంబ సభ్యులు, గ్రామస్తులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. పోలీసులు ఘటనకు గల కారణాలపై దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

## డాక్టర్ బి ఎస్ రావు స్మారక రాష్ట్రస్థాయి క్రీడల్లో కర్నూలు శ్రీ చైతన్య స్కూల్ (కె.1బ్రాంచ్) విద్యార్థి ప్రతిభ

### షార్ట్ పుట్ పోటీలో తృతీయ బహుమతి




కర్నూలు ప్రతినిధి మార్చి 26 యువతరం న్యూస్: విజయవాడ లో మార్చి 22 జరిగిన రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా శ్రీ చైతన్య విద్యా సంస్థల చైర్ పర్సన్ డాక్టర్ లక్ష్మీ బాయి పాల్గొన్నారు. ఈ పోటీల్లో రాష్ట్రంలోని అన్ని జిల్లాల చైతన్య స్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు. కర్నూలు శ్రీ చైతన్య స్కూల్ విద్యార్థి ఎస్. మాలిక్ భాష ప్రతిభ కనప రిచారు. షాట్ పుట్ సీనియర్స్ విభాగంలో తృతీయ స్థానం లో నిలిచి బహుమతి సాధించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ లక్ష్మి బాయి మాట్లాడుతూ విద్యార్థుల్లో క్రమశిక్షణ, బృంద స్ఫూర్తి, శారీరక దృఢత్వాన్ని ప్రోత్సహించేందుకు ఈ క్రీడలు నిర్వహించడం జరిగింది అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏజీఎం సురేష్, ఆర్ ఐ రామాంజనేయులు, అన్ని జోన్ల పిఈటి లు, పాల్గొన్నారు. ఈ మేరకు గురువారం స్థానిక శ్రీ చైతన్య పాఠశాలనందు విద్యార్థి మాలిక్ భాషను ప్రిన్సిపల్ మంజుల, డీన్ రాజేశ్వర్ రెడ్డి మరియు పాఠశాల సిబ్బంది అభినందించారు.

## చైన్ దొంగలను పట్టుకున్న పోలీసులు

### అభినందించిన సిఐ శ్రీనివాసులు



అమడగూరు మార్చి 26 యువతరం న్యూస్: మండలంలో వెంకట్ నారాయణ పల్లి క్రాస్ దగ్గర శ్రీనివాసులు ఎస్ఐ గోపాల్ కృష్ణ వాహనాల తనిఖీలు నిర్వహిస్తుండగా, నవరాల హరి, వయస్సు 28, సంవత్సరాలు తండ్రి, నవరాల రఘు, బస్సునుకొండ, మదనపల్లి అన్నమయ్య జిల్లా అను అతనిని గురువారం అనగా 26వ తేదీన ఉదయం,11:30 నిమిషాలకు, వెంకటనారాయణ పల్లి క్రాస్, దగ్గర, అరెస్టు చేసి, ఈ,నంబర్ 10, 2025 బ/ం 304, (2) 65/ 2025బ/ ం 304 (2) కేసులలో ముద్దాయిని రిమెంటుకు రిమాండ్ కు తరలించడం జరిగింది ఎస్సై గోపాలకృష్ణ సిఐ శ్రీనివాసులు తెలియజేయడమైనది ఇతనపై సత్యసాయి జిల్లా అన్నమయ్య జిల్లా నందు పోలీస్ స్టేషన్లో పలు కేసులు నమోదు చేయబడ్డాయి నేరస్తుల్ని పట్టుకోవడంలో కృషిచేసిన అమడగూరు పోలీస్ సిబ్బందిని నల్లమడ సిఐ శ్రీనివాసులు అభినందించారు ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు .

## కళ్యాణానికి ముస్తాబైన రామాలయాలు







కొత్తపల్లి మార్చి 26 యువతరం న్యూస్: శ్రీరామనవమి సందర్భంగా మండల కేంద్రం కొత్తపల్లి, ఎదురుపాడు మరియు ఆయా గ్రామాలలో రామాలయాలు శుక్రవారం జరిగే సీతారాముల కల్యాణ మహోత్సవానికి సర్వాంగ సుందరంగా ముస్తాబయ్యాయి. రంగురంగుల విద్యుత్ దీపాలు, పుష్పాలంకరణలతో ఆలయాలు భక్తులకు స్వాగతం పలుకుతున్నాయి. శుక్రవారం అభిజిత్ లగ్న పుష్కారాంశ శుభలగ్న ముహూర్తంన సీతారామ కళ్యాణం కనుల విందుగా నిర్వహించనున్నారు. ఈ వేడుకకు భక్తులు పెద్ద సంఖ్యలో హాజరైస్వామి వారి కృపకు పాత్రులు కాగలరని ఆలయ అర్చకులు, ఆలయ కమిటీ సభ్యులు కోరారు. కల్యాణ అనంతరం తీర్థ ప్రసాద వితరణ ఉంటుందని నిర్వాహకులు పేర్కొన్నారు. ఎదురుపాడు గ్రామంలో శనివారం రథోత్సవ కార్యక్రమం ఉంటుందని నిర్వాహకులు తెలిపారు.

## ఉల్లి సాగులో యాజమాన్య పద్ధతులు పాటించాలి




కొత్తపల్లి మార్చి 26 యువతరం న్యూస్: ఉల్లి సాగులో సరైన యాజమాన్య పద్ధతులు పాటిస్తే అధిక దిగుబడులు పొందవచ్చని కర్నూల్ డాట్ సెంటర్ ప్రిన్సిపాల్ సైంటిస్ట్ డాక్టర్ పి. సుజాతమ్మ ఉల్లి రైతులకు తెలిపారు. ఆమె గురువారం మండల పరిధిలోని ఎదురుపాడు గ్రామంలో ఉల్లి సాగులో మెలకువలపై ఉద్యాన శాఖ అధికారి కె. చందన ఆధ్వర్యంలో రైతు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉల్లి సాగులో మేలు రకాలైన ఆర్క వికాస్, నాసిక్ రెడ్,బీమా శ్వేత భీమా రెడ్,భీమా వికాస్ మొదలగు రకాలు సాగు చేసుకోవాలన్నారు. నారు కోసే ముందు విత్తన శుద్ధి తప్పనిసరిగా చేసుకోవాలన్నారు. నారు 6 నుంచి 8 వరాల వయసులో నాటుకోవాలన్నారు. ఉల్లి నాటుకునే ముందు దుక్కిలో ట్రైకోడెర్మా విరిడి తప్పక వాడాలని న్నారు. మోతాదుకు మించి నత్రజని ఎరువులు వాడరాదన్నారు. కోతకు 15 రోజుల ముందు నీరు కట్టడం ఆపేయాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉద్యాన శాఖ సహాయకులు విజయ్ గ్రామ పెద్దలు చంద్రశేఖర్ రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

# శ్రీ చౌడేశ్వరి దేవి అమ్మవారి నూతన తేరు ట్రయల్





తేరుకు అడ్డంగా ఉన్నా అక్రమ కట్టడాలు తొలగింపు



అమడగూరు మార్చి 26 యువతరం న్యూస్: మండల కేంద్రంలో వెలసిన శ్రీ చౌడేశ్వరీ దేవి అమ్మవారు బ్రహ్మోత్సవాలలో, త్వరలో ప్రారంభం కానుండడంతో శ్రీ చౌడేశ్వరి దేవి అమ్మవారి ఆలయానికి నూతనంగా నిర్మించిన తేరు (రథం) ట్రయల్‌ను గురువారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్త పొట్ట పురుషోత్తం రెడ్డి ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.నూతన తేరు నిర్మాణం పూర్తయ్యిన అనంతరం భక్తులు ట్రయల్ రన్ నిర్వహించి, తేరు సాఫీగా నడుస్తుందో లేదో పరిశీలించారు.తేరుకు అడ్డుగా ఉన్న అక్రమంగా నిర్మించిన భవనాలను గ్రామ ప్రజలు పోలీసుల ఆధ్వర్యంలో తొలగించారు.ఈ తేరు రాబోయే ఉత్సవాల్లో ప్రధాన ఆకర్షణగా నిలవనుందని ఆలయ ధర్మకర్త పొట్ట పురుషోత్తం రెడ్డి తెలిపారు. గ్రామ ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తూ,ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు సిద్ధమవుతున్నారన్నారు.కావునా అమ్మవారు బ్రహ్మోత్సవాలు అందరూ సకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు,భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేసే పెన్నా కాలేజీ ఫేర్‌వెల్ వేడుకలు








యాడికి మార్చి 26 యువతరం న్యూస్: యాడికి మండలం, బోయరెడ్డిపల్లి లో ఉన్న పెన్నా కాలేజీ అఫ్ సిమెంట్ సైన్సెస్ నందు వార్షికోత్సవ మరియు సీనియర్ స్టూడెంట్స్ వీడుకోలు సభను డా. జి. సుమతి, ప్రిన్సిపాల్ అధ్యక్షతన గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అథితులు గా హాజరైన ప్రొఫెసర్ జి వెంకటరమణ డైరెక్టర్ అఫ్ ఎవాల్యూయేషన్ శ్రీకృష్ణదేవరాయ యూనివర్సిటీ అనంతపూర్ నుంచి ముఖ్యఅతిథిగా పాల్గొనడం జరిగింది.వారు మాట్లాడుతూ 100% ఫలితాలను సాధిస్తున్న కళాశాలకు వంద శాతం ఉద్యోగ అవకాశాలను కల్పిస్తున్న అదాని మేనేజ్మెంట్ కి అభినందనలు తెలిపారు. విలువలతో కూడిన విద్యను అందిస్తున్న ప్రిన్సిపాల్ మరియు సిబ్బందిని కొనియాడారు. విశిష్ట అథితులు గా హాజరైన క్లస్టర్ హెచ్ఆర్ హెడ్, అదాని సిమెంట్స్ వై. కోటేశ్వరరావు మాట్లాడుతూ కళాశాలలో వంద శాతం ఉద్యోగ అవకాశాల కల్పనకు అన్ని విధాలుగా తోడ్పాటు అందిస్తామని హామీ ఇచ్చారు. మరో విశిష్ట అథితి గా హాజరైన అదాని సిమెంట్ చీఫ్ ప్లాంట్ మేనేజర్ కే.వెంకటస్వామి బోయరెడ్డిపల్లి మాట్లాడుతూ ఉద్యోగ నైపుణ్యాభివృద్ధికి కావలసిన సహకారాన్ని అందించడం తమ భాద్యత అని తెలిపారు. ఇంకా ఈ కార్యక్రమంలో హెచ్ఆర్, డిపార్ట్మెంట్ హెడ్స్, కళాశాల లెక్చరర్స్, సెక్యూరిటీ సిబ్బంది తదితరులు పాల్గొనడం జరిగింది.

# ప్రభుత్వం తరఫున బాధిత కుటుంబాలకి ఆర్థిక సహాయం అందజేసిన ఎమ్మెల్యే కె.ఈ శ్యాం కుమార్





తెలుగుదేశం పార్టీ
కార్యకర్తల సంక్షేమ విభాగం

తేదీ: 16-03-2026

తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యునికి ప్రమాద భీమా చెల్లింపు సమాచారం

To,
కొట్టం పద్మావతి
H No 2-146 రామల్లకోట (గ్రా)
వెల్దుర్తి మండలం
కర్నూలు జిల్లా

తెలుగుదేశం పార్టీకి మరియు ప్రజలకు కొట్టం రామనాయుడు గారు ఎంతో సేవ చేశారు. కష్టకాలంలో పార్టీ వెన్నంటే నడిచారు. అలాంటి వారి అకాల మరణం టీడీపీ కుటుంబానికి తీరని లోటు.


ప్రమాద భీమా పొందిన వారి వివరములు

| | |
|---|---|
| పాలసీదారుని పేరు | : కొట్టం రామనాయుడు |
| పార్టీ సభ్యత్వం నెంబరు | : 04464105 |
| నామినీ పేరు | : కొట్టం పద్మావతి |
| క్లెయిమ్ మొత్తం(రూ.ల్లో) | : 5,00,000/- (ఐదు లక్షల రూపాయలు) |
| పేమెంట్ తేదీ | : 16-03-2026 |
| ధ్రువీకరించినవారు | : శశికళధరప్ప (నాయకుడు) |

మీ కుటుంబం ఆత్మస్థైర్యంతో నిలబడేందుకు ఈ మొత్తం ఉపయోగపడుతుందని ఆశిస్తున్నాం
మీ కుటుంబానికి అన్నివేళలా తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుంది.

సంఘీభావంతో
మీ నారా లోకేష్

ఎన్టీఆర్ భవన్, ఆత్మకూరు గ్రామం, మంగళగిరి మండలం, గుంటూరు – 522503, ఆంధ్రప్రదేశ్



తెలుగుదేశం పార్టీ
కార్యకర్తల సంక్షేమ విభాగం

తేదీ: 24-02-2026

తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యునికి ప్రమాద భీమా చెల్లింపు సమాచారం

To,
బోయ జ్యోతి
H No 6-17 శ్రీరంగపురం (గ్రా)
వెల్దుర్తి మండలం
కర్నూలు జిల్లా

తెలుగుదేశం పార్టీకి మరియు ప్రజలకు బోయ రామంజనేయులు గారు ఎంతో సేవ చేశారు. కష్టకాలంలో పార్టీ వెన్నంటే నడిచారు. అలాంటి వారి అకాల మరణం టీడీపీ కుటుంబానికి తీరని లోటు.

ప్రమాద భీమా పొందిన వారి వివరములు

| | |
|---|---|
| పాలసీదారుని పేరు | : బోయ రామంజనేయులు |
| పార్టీ సభ్యత్వం నెంబరు | : 03305380 |
| నామినీ పేరు | : బోయ జ్యోతి |
| క్లెయిమ్ మొత్తం(రూ.ల్లో) | : 5,00,000/- (ఐదు లక్షల రూపాయలు) |
| పేమెంట్ తేదీ | : 24-02-2026 |
| ధ్రువీకరించినవారు | : బాలా హుస్సేన్ (అల్లుడు ) |


మీ కుటుంబం ఆత్మస్థైర్యంతో నిలబడేందుకు ఈ మొత్తం ఉపయోగపడుతుందని ఆశిస్తున్నాం
మీ కుటుంబానికి అన్నివేళలా తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుంది.


సంఘీభావంతో
మీ నారా లోకేష్

ఎన్టీఆర్ భవన్, ఆత్మకూరు గ్రామం, మంగళగిరి మండలం, గుంటూరు – 522503, ఆంధ్రప్రదేశ్

వెల్దుర్తి మార్చి 26 యువతరం న్యూస్: టీడీపీ పార్టీ తన కార్యకర్తల కుటుంబాలను ఆదుకునేందుకు, ప్రమాదవశాత్తూ మరణించిన కార్యకర్తలకు, వారి కుటుంబ సభ్యులకు రూ.5 లక్షల ప్రమాద బీమా సౌకర్యాన్ని కల్పిస్తోంది అని పత్తికొండ నియోజకవర్గ ఎమ్మెల్యే కేఈ శ్యామ్ కుమార్ పేర్కొన్నారు. కేవలం 100 రూపాయలకు ఈ సౌకర్యం కల్పించింది అని చనిపోయిన తర్వాత వారి కుటుంబాలను ఈ అమౌంట్ చాలా ఉపయోగం పడుతుంది అని అన్నారు. గురువారం వెల్దుర్తి మండలం రామల్లకోట గ్రామానికి చెందిన కొట్టం రామానాయుడు కరెంట్ షాక్ తో చనిపోగా వారి భార్యా కొట్టం పద్మావతి కుటుంబానికి రూ.5 లక్షల రూపాయలు, శ్రీరంగాపురం గ్రామానికి చెందిన బోయ రామాంజనేయులు పాము కాటుతో చనిపోగా వారి భార్య బోయ జ్యోతి కుటుంబానికి రూ. 5 లక్షల రూపాయలు నేరుగా వారి అకౌంట్ కే వచ్చాయి అని తెలిపారు. వారి కుటుంబానికి ఈ మొత్తం చాలా ఉపయోగపడుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ముఖ్య నాయకులు, గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రతపై అవగాహన డెమో



హైవే మొబైల్స్ పోలీసులకు ప్రత్యేక శిక్షణ

కర్నూలు ప్రతినిధి మార్చి 26 యువతరం న్యూస్: ప్రమాదాల సమయాలలో తీసుకోవాల్సిన చర్యలపై మార్గదర్శకాల గురించి తెలిపిన ... కర్నూలు ట్రాఫిక్ సిఐ మన్సురుద్దీన్. కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ ఆదేశాల మేరకు కర్నూలు డిఎస్పీ జె. బాబు ప్రసాద్ పర్యవేక్షణలో కర్నూలు ట్రాఫిక్ సీఐ మన్సురుద్దీన్ ఆధ్వర్యంలో గురువారం జిల్లా పోలీసు కార్యాలయంలోని పరేడ్ మైదానంలో రోడ్డు భద్రత పై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. యాసిడ్ ట్యాంకర్ కు డ్యామేజ్ అయినప్పుడు ఎమి చేయాలి, పెట్రోలియం, ఎక్స్ ప్లోజివ్స్ పేలినప్పుడు , ఎక్కువ మంది చనిపోయినప్పుడు త్వరితగతిన చేపట్టవలసిన విషయాల గురించి కర్నూలు ట్రాఫిక్ పోలీసులు రోడ్డు సేఫ్టీ వారితో కలిసి హైవే మొబైల్స్ పోలీసులకు వివరించారు. ఈ కార్యక్రమంలో కర్నూలు జిల్లా హైవే మొబైల్స్ సిబ్బందికి రోడ్డు భద్రతకు హైవే మొబైల్స్ వాహనాలలో ఉండాల్సిన పరికరాలు మరియు రోడ్డు ప్రమాదాలు సంభవించినప్పుడు తీసుకోవాల్సిన తక్షణ చర్యలపై ప్రాక్టికల్ డెమో నిర్వహించారు.జాతీయ రహదారులు , రాష్ట్ర రహదారులపై ప్రమాదాలు జరిగినప్పుడు అనుసరించాల్సిన విధానాలు, ముఖ్యంగా ప్రత్యామ్నాయ మార్గాలను తక్షణమే ప్రారంభించడం, గాయపడిన వారిని గోల్డెన్ అవర్స్ లోపల ఆసుపత్రులకు తరలించడం వంటి ముఖ్య అంశాలపై సిబ్బందికి వివరించారు. అలాగే ప్రమాద స్థలంలో భద్రతా చర్యలలో భాగంగా వాహనం వెనుక 150 అడుగుల దూరంలో, ముందుభాగంలో హెచ్చరికల వంటి త్రిభుజం ఆకారం ఉన్న రేడియం బోర్డులు ఏర్పాటు చేయడం, టేపరింగ్ ప్యాటర్న్ మరియు 100 అడుగుల వరకు స్పేసింగ్ పాటించడం వంటి అంశాలు తెలియజేశారు. సిబ్బంది రేడియం జాకెట్లు ధరించడం, బ్యాటన్లు వినియోగించడం, వాహనాల హజర్డ్ లైట్లు ఆన్ చేయడం వంటి భద్రతా చర్యలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు.ఎఈ కార్యక్రమం ద్వారా రోడ్డు ప్రమాదాల జరిగినప్పుడు త్వరితగతిన చర్యలు తీసుకోవడంతో ప్రాణనష్టాన్ని తగ్గించవచ్చని పోలీసు అధికారులు తెలిపారు.

# తగిన పరిహారం అందించాలి



కొత్తపల్లి మార్చి 26 యువతరం న్యూస్: 167కే జాతీయ రహదారిలో భూములు కొల్పోయిన వారికి తగిన పరిహారం అందించాలని ఎర్రమరం గ్రామ రైతులు కొత్తపల్లి తహసీల్దార్ ఉమారాణికి గురువారం వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ సెంట్కు రూ. 4వేలు మాత్రమే వేశారని, సారవంతమైన భూములు కొల్పోవడంతో తమకు ఉపాధి కరువవుతందన్నారు. సెంట్ కు రూ20 వేలు పరిహారం అందించి న్యాయం చేయాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో ఆ గ్రామ రైతులు మద్దిలేటి, వేదమూర్తి, జయన్న, నారయణ తదితరులు పాల్గొన్నారు.


# శ్రీరామ నవమికి ఆలయాలు ముస్తాబు




పెద్దవడుగూరు మార్చి 26 యువతరం న్యూస్: శ్రీరామ నవమి వేడుకలకు ఆలయాలు ముస్తాబయ్యాయి. శుక్రవారం సీతారామల కల్యాణ మహోత్సవానికి ఆలయాల వద్ద నిర్వాహకులు ఏర్పాట్లు చేస్తున్నారు. సీతారాముల కల్యాణం మండల కేంద్రమైన పెద్దవడుగూరు పేట రామాలయం వీధిలో కన్నుల పండుగ చేయనున్నారు.ఆలయాల వద్ద ఇప్పటికే చలువ పందిళ్లు, విద్యుత్ అలంకరణలు చేశారు. మేడమాకులపల్లి, కోటకొండ, క్రిష్టిపాడు, కాశేపల్లి,మలేనిపల్లి, గుత్తిఅనంతపురం, పెద్దవడుగూరు తదితర గ్రామాల్లో శ్రీరామనవమి వేడుకలకు ఏర్పాట్లు చేశారు.

# ఘనంగా మొలక సీమ నాగేశ్వర రెడ్డి 11 వ వర్ధంతి

తండ్రి వర్ధంతి సందర్భంగా కుమారులు లోకేశ్వర రెడ్డి ధర్మారెడ్డి అన్నదాన కార్యక్రమం



కర్నూలు ప్రతినిధి మార్చి 26 యువతరం న్యూస్: తండ్రి 11 వర్ధంతి సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించిన కుమారులు. వివరాల్లోకి వెళితే కీ.శే మొలక సీమ నాగేశ్వరరెడ్డి 11వ వర్ధంతి కార్యక్రమం ఆయన కుమారులు మొలక సీమ లోకేశ్వర రెడ్డి మరియు ధర్మారెడ్డి వారి కుటుంబ సమేతంగా గురువారం నాడు ఘనంగా నిర్వహించారు. తండ్రి వర్ధంతి సందర్భంగా ప్రతి సంవత్సరం సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుంటారు. అందులో భాగంగా ఈ సంవత్సరం కూడా తండ్రి వర్ధంతి సందర్భంగా కర్నూల్ పట్టణంలోని బుధవార పేటలో ఉన్న సాయి ఎడ్యుకేషనల్ రూరల్ మరియు అర్బన్ డెవలప్మెంట్ సొసైటీ నందు పిల్లలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా కుమారులు లోకేశ్వర రెడ్డి ధర్మారెడ్డి మాట్లాడుతూ మా తండ్రి నాగేశ్వర రెడ్డి వర్ధంతి సందర్భంగా ప్రతి సంవత్సరము ఏదో ఒక కార్యక్రమం నిర్వహిస్తూ ఉంటామని అందులో భాగంగా ఈ సంవత్సరం కూడా అన్నదానం నిర్వహించాలని నిర్ణయించుకొని పట్టణంలోని సాయి ఎడ్యుకేషనల్ రూరల్ మరియు అర్బన్ డెవలప్మెంట్ సొసైటీ లోని పిల్లలకు అన్నదానం నిర్వహించినట్లు తెలిపారు.అన్నం పరబ్రహ్మ స్వరూపం అని అన్ని దానాలకన్న అన్నదానం మిన్న అని ప్రతి ఒక్కరు కూడా ఇతరులకు సహాయం చేసే విధంగా అలవాటు చేసుకోవాలని ఎంతోమంది అభాగ్యులు అన్నం లేక ఇబ్బంది పడుతున్నారని అలాంటి వారికి మనకు తోచిన సహాయం చేస్తే ఆ దేవుడు కూడా మనకు సహాయం చేస్తాడని అన్నారు.ఈ కార్యక్రమంలో సాయి ఎడ్యుకేషనల్ సొసైటీ పిల్లలు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# ఆధార్ కార్డుపై కీలక అప్డేట్.. కొత్త యాప్‌లో మొబైల్ నెంబర్,అడ్రస్ అప్డేట్ మరింత ఈజీ.. ఎలానో చూడండి




కేంద్ర ప్రభుత్వం బుధవారం కొత్త ఆధార్ యాప్‌ను లాంచ్ చేసింది. ఇందులో అనేక కొత్త ఫీచర్లు ఉన్నాయి. మీ కుటుంబసభ్యుల వివరాలు అన్నీ ఒకేచోట ఉండటంతో పాటు బయోమెట్రిక్ వివరాలను లాక్, అన్ లాక్ చేసుకోవచ్చు. ఈ యాప్ ఎలా ఉపయోగించాలో చూద్దాం. యూఐడీఏఐ కొత్త ఆధార్ యాప్‌ను జనవరి 28వ తేదీన అందుబాటులోకి తీసుకొచ్చింది. ఆధార్ పేరుతో ఈ యాప్‌ను ప్రవేశపెట్టింది. గతంలోనే ఈ యాప్ తీసుకురాగా.. ఇప్పుడు పూర్తి స్థాయి వెర్షన్‌ను విడుదల చేసింది. ఢిల్లీలో జరిగిన కార్యక్రమంలో కేంద్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్ మంత్రి అశ్విని వైష్ణవ్ ఈ యాప్‌ను అధికారికంగా ప్రారంభించారు. ఈ పూర్తి స్థాయి వెర్షన్‌లో అనేక కొత్త ఫీచర్లు జోడించారు. దీంతో ఆధార్ వినియోగదారలు మరింత సురక్షితంగా, సులభంగా ఆధార్ సేవలను ఉపయోగించుకోవచ్చు. ఆధార్‌కు మరింత భద్రత పెరగనుంది. ఇందులోని ఫీచర్లు ఏంటి.. ఎలా వాడాలి అనే విషయాన్ని చూద్దాం.

**ఎలా వాడాలంటే..**

–గూగుల్ ప్లే స్టోర్‌లోకి వెళ్లండి –ఆధార్ అని సెర్చ్ చేసి యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోండి –మొబైల్ మోనూలోకి వెళ్లి యాప్‌ను క్లిక్ చేయండి –కెమెరా, ఎస్ఎంఎస్, కాల్స్‌కు అనుమతులు ఇవ్వండి –ఇక ఫొటోలు, వీడియోలు రికార్డ్ చేయాలంటే ఫొటోలు, వీడియోలకు అనుమతి ఇవ్వాల్సి ఉంటుంది –ఇక నోటిఫికేషన్స్ అందుకోవాలంటే నోటిఫికేషన్స్ వచ్చేలా అనుమతి ఇవ్వండి –ఇక కాల్స్, మెస్సేజ్‌లు చేయడానికి కూడా అనుమతి ఇవ్వండి –ఆ తర్వాత మీ ఆధార్ నెంటర్ ఎంటర్ చేసి కన్ఫామ్‌పై క్లిక్ చేయండి –ఆ తర్వాత టర్మ్స్ అండ్ కండీషన్స్‌ను ఓకే చేయండి –ఇక మీ మొబైల్‌లో రెండు నెంబర్లు ఉంటే ఏ నెంబర్‌తో రిజిస్ట్రేషన్ చేయాలనే ఆప్షన్ ఎంచుకోండి –ఆ తర్వాత ఓటీపీని ఎంటర్ చేసి నెక్ట్స్ స్టెప్‌కు వెళ్లండి –ఇక ఫేస్ అథెంటిఫికేషన్ ప్రాసెస్ పూర్తి చేయండి –కళ్లద్దాలు ఉంటే తీసివేసి వెలుతురు చుట్టూ బాగుండేలా చూసుకోండి. –ఆ తర్వాత పర్సనల్ పిన్‌ను నెంబర్లను ఎంటర్ చేసి పాస్‌వర్డ్ సెట్ చేసుకోండి

# టాలీవుడ్‌లోనూ జస్టిస్ హేమ కమిటీ ప్రకంపనలు

## సీఎం రేవంత్‌కు మంచు విష్ణు ప్రత్యేక విజ్ఞప్తి




జస్టిస్ హేమ కమిటీ నివేదిక సినిమా ఇండస్ట్రీలో ప్రకంపనలు రేపుతోంది. ముఖ్యంగా అద్భుతమై కళాత్మకమైన సినిమాలు తీస్తారన్న మలయాళ సినిమా ఇండస్ట్రీ ఈ నివేదికతో భారీ కుదుపునకు లోనైంది. సినిమా ఇండస్ట్రీలో తాము ఎదుర్కొన్న లైంగిక వేధింపులు, హింస గురించి ఒక్కొక్కరూ ధైర్యంగా బయటకు వచ్చి మాట్లాడుతున్నారు. దీంతో ఇతర ఇండస్ట్రీల్లోనూ జస్టిస్ హేమ కమిటీ తరహా విచారణ జరగాలని నటీమణులు కోరుతున్నారు. టాలీవుడ్ లోనూ ఇలాంటి కమిటీని ఏర్పాటు చేయాలని సమంతతో పాటు పలువురు నాయికలు డిమాండ్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే మా అధ్యక్షులు మంచు విష్ణు తెలంగాణ ప్రభుత్వానికి ఒక ప్రత్యేక విజ్ఞప్తి చేశారు. తెలుగు సినిమా ఇండస్ట్రీలో పనిచేస్తున్న మహిళల భద్రత, రక్షణను మరింత మెరుగుపరచడం కోసం వారి తరపున ప్రాతినిధ్యం వహించేందుకు ఒక ప్రత్యేక కమిషన్‌ను ఏర్పాటు చేయాలని సీఎం రేవంత్ రెడ్డిని కోరారు మంచు విష్ణు. ఈ మేరకు సామాజిక మాధ్యమాల వేదికగా ఒక పోస్ట్ పెట్టారు. 'మా' అధ్యక్షుడిగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, సినిమాటోగ్రఫీశాఖ మంత్రులకు నాదొక ప్రత్యేక విజ్ఞప్తి. తెలుగు చిత్ర పరిశ్రమలోని మహిళలకు రక్షణ, భద్రత మరింత మెరుగుపడేలా వారి తరపున ప్రాతినిధ్యం వహించేందుకు ఓ కమిషన్ ఏర్పాటు చేయండి. కెమెరా ముందు వెనుక ప్రతి ఒక్కరికీ భద్రతతో కూడిన పరిస్థితులు ఉండాలన్న దానికి మేం చాలా ప్రాధాన్యం ఇస్తున్నాం. తెలుగు చిత్ర పరిశ్రమ అభివృద్ధికి 'మా' ఎప్పుడూ కట్టుబడి ఉంది. మహిళ భద్రత, సాధికారితకు ప్రతిరూపంలా నిలిపేందుకు తెలుగు సినిమా ఇండస్ట్రీలోని ప్రతి ఒక్కరి నుంచి సలహాలు, సూచనలను ఆహ్వానిస్తున్నాం' అని ఎక్స్ లో రాసుకొచ్చారు మంచు విష్ణు. ప్రస్తుతం ఈ పోస్ట్ వైరల్ గా మారింది. మరి టాలీవుడ్ ఇండస్ట్రీలోని మహిళల భద్రతపై మంచు విష్ణు చేసిన విజ్ఞప్తిపై సీఎం రేవంత్ రెడ్డి ఎలాంటి చర్యలు తీసుకుంటారో చూడాలి.

## ముందు నువ్వు జాగ్రత్త చంద్రబాబు బాబాయ్!



చంద్రబాబు బాబాయ్.. ఏంటి నువ్వు? ఎప్పుడూ జనాల గురించి ఆలోచించడమే గానీ, నీ ఆరోగ్యం గురించి పట్టించుకోవా? ఐదు రోజుల నుంచి వరద నీళ్ళలోనే, జనం మధ్యలోనే...ఇంటికి కూడా వెళ్ళకుండా తిరుగుతున్నావ్. నీ ఆలోచన ఎప్పుడూ జనం క్షేమం గురించే వుంటుందిలే గానీ, కాస్త నీ గురించి కూడా కాస్త పట్టించుకోవయ్యా బాబూ! ఏంటీ, నువ్వేమన్నా బాలాకుమారుడివి అనుకుంటున్నావా? నీకు అర్థమవుతోందో లేదోగానీ, నువ్వు డైమండ్ జూబిలీకి వచ్చేశావు బాబాయ్!గతంలో కూడా ఇలాగే పనిచేశాను.. ఇప్పుడు కూడా ఇలాగే చేస్తానంటే ఎలాగయ్యా? అప్పట్లో అంటే నీ వయసు 57.. ఇప్పుడేమో 75. నీ వయసునైనా గౌరవించి కాస్త ఈ రకమైన హార్డ్ వర్క్ తగ్గించు బాబాయ్!నువ్విప్పుడు చిన్న పిల్లాడితో సమానం. నిన్ననో, మొన్నో ఓ వీడియోలో చూశా.. నువ్వేంటీ? నీ వయసేంటీ?పాతిక కిలోల బస్తాని లేపి అవతల పెట్టేశావు. నీ వయసుకి ఇలాంటి పనులు చేయడం కరెక్టా చెప్పు? పాతిక కిలోల బస్తాని లేపాలంటే పాతికేళ్ళ వయసున్న కుర్రాళ్ళు కూడా వామ్మో అంటారు.. నువ్వేంటయ్యాబాబు..చిటుక్కుమని లేపేశావ్.. లటుక్కుమని పక్కన పెట్టేశావ్. అయినా ఇలాంటి పనులు చేయాల్సిన అవసరం నీకేంటి బాబాయ్? అసలు నీకు చెప్పడం మా వల్ల కాదు స్వామీ...ఈ వయసులో నిన్ను అపురూపంగా చూసుకోవాలి. జాగ్రత్తగా కాపాడుకోవాలి. నువ్వేమో సీతయ్యకి తాతయ్యలాగా తయారయ్యావ్. ఎవరి మాటా వినడు చంద్రయ్య అన్నట్టుగా ఇలాంటి హార్డ్ వర్క్ చేస్తున్నావ్.అవునుగానీ, ఈరోజు నువ్వు బుడమేరుకి గండి పడిన ప్రాంతానికి వెళ్ళినప్పుడు ఫంటు ఎక్కావు. అప్పుడు లైఫ్ జాకెట్ వేసుకోవాలని తెలియదా? దానికితోడు కాలు స్లిప్పయితే వాగులో పడిపోయేలా వున్న ఆ రైల్వే ట్రాక్ పక్క నుంచి వెళ్ళడమేంటి? కరెక్ట్.గా అప్పుడే రైలు రావడమేంటి?సమయానికి చూసుకోకపోతే ఏమైపోయేది? యో.. చూసుకోబళ్ళా? నీ పక్క నుంచి రైలు దూసుకువెళ్తున్న వీడియో చూసి మాకు గుండెలు గుబగుబలాడాయి.ఫిలమెంటు రాలిపోయినంత పనైంది. రైలు పక్కన వున్న నువ్వు మాత్రం.. నాకిలాంటివి మామూలే అని సంతూర్ మామ్ లాగా ఎక్స్.ప్రెషన్ ఇచ్చి నిల్చున్నావ్. అంతేలే, అలిపిరిలో క్లైమోర్ మైన్స్ పేల్చినా చాలా లైట్‌గా తీసుకున్న మొండిఘటానివి నువ్వు.అయినా గండి పడిన చోట సిట్యుయేషన్ ఎలా వుందో అధికారులు చెబుతారు కదా... నువ్వెందుకు లింగులింగుమంటూ వెళ్ళావ్? నేను వెళ్ళాల్సిందే.. నేను చూడాల్సిందే అంటావ్..ఇలాంటప్పుడే నిన్ను చూస్తే కోపం వస్తుంది. ముందు నువ్వు సేఫ్‌గా వుండాలి. ఆ తర్వాతే మిగతా విషయాలు! ఇదిగో బాబాయ్..నువ్వు మర్యాదగా మేం చెప్పినట్టు వింటావా? లేక భువనమ్మకి చెప్పి నిన్ను కంట్రోల్ చేయించాలా? ఏదో మా పిచ్చిగానీ, నువ్వు ఆమె మాట కూడా వినేరకం కాదు. చూడు చంద్రబాబు బాబాయ్...నీ జీవితం నువ్వు ఎప్పుడో జీవించేశావ్.. ఇప్పుడు నువ్వు జీవిస్తున్నది నీ జీవితం కాదు.. మా జీవితం! నీ జీవితం ఇప్పుడు మా జీవితం కాబట్టి, నువ్వు నీ ఇష్టమొచ్చినట్టు వుంటానంటే మేం ఒప్పుకోం.మన రాష్ట్రం విభజనతో సగం నాశనం అయింది. ఆ దరిద్రుడు జగన్ మిగతా సగాన్ని కూడా నాశనం చేసి సర్వనాశనం చేసిపారేశాడు. ఇప్పుడు మన రాష్ట్రాన్ని కాపాడేది నువ్వు తప్ప మరెవరూ కాదు.. మాకు నువ్వు తప్ప మరో దిక్కు లేదు.అందువల్ల నువ్వు నీకోసం కాకపోయినా... మాకోసమైనా రిస్కులు చేయకయ్యా మహానుభావా! నువ్వు ఈ రాష్ట్రాన్ని దారిలో పెట్టాలి. ఆ నీచ, నికృష్టుడైన జగన్ బారి నుంచి మమ్మల్ని కాపాడాలి.అమరావతిని అంతర్జాతీయ స్థాయి నగరంగా మార్చాలి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం దేశంలోనే నంబర్‌వన్ రాష్ట్రం కావాలి.. ఇదంతా చేయడానికి... ఇదంతా చూడటానికి..నువ్వు నిండు నూరేళ్ళ చల్లగా వుండాలి. నీకు దణ్ణం పెడతాం నాయనా.. నీ వయసుకు మించిన సాహసాలు చేయకు.. మాకు టెన్షన్ తెప్పించకు.ఎందుకంటే, నువ్వు మాకు అపూర్వం.. నువ్వు మాకు అపురూపం.. అంతే!

# నిఘా నీడలో మంత్రులు.. ఢిల్లీలో నేతల కదలికలపైనా సర్వెలెన్స్!



- నేతలు, అధికారుల కదలికలపైనా కన్ను
- ప్రత్యేక విభాగంతో నిరంతర నిఘా
- తనపై ఎవరైనా ఫిర్యాదు చేసినట్టు తెలిస్తే.. ఆస్థాన మీడియాలో వ్యతిరేక కథనాలు

రాష్ట్రంలో ఇప్పుడంతా నిఘా రాజ్యం నడుస్తున్నది. మంత్రులు, కీలక నేతలపై నిరంతర నిఘా కొనసాగుతున్నట్టు సమాచారం. ముఖ్యంగా కొందరు మంత్రుల కదలికలను తెలుసుకునేందుకు పోలీసు శాఖలోని నిఘా విభాగం ఆధ్వర్యంలో ప్రత్యేక దళాన్ని నియమించినట్టు కాంగ్రెస్ వర్గాల్లో జోరుగా ప్రచారం జరుగుతున్నది. కీలక పోస్టుల్లో ఉన్న అధికారుల కదలికలనూ నిరంతరం గమనిస్తున్నారని తెలుస్తున్నది. ప్రభుత్వం ఏర్పడిన కొత్తలో తమ ప్రభుత్వంలో మంత్రులపై, అధికారపార్టీ ఎమ్మెల్యేలపై నిఘానే ఉండదని, ఎల్లడలా స్వేచ్ఛ ఉంటుందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చెప్పిన విషయం తెలిసిందే. అయితే, ఇప్పుడు సీన్ రివర్స్ అయ్యిందని పలువురు కాంగ్రెస్ నేతలు సన్నిహితుల వద్ద వాపోతున్నారు. గడిచిన రెండు నెలలుగా తెరపైకి వచ్చిన వివిధ అంశాల నేపథ్యంలో మంత్రులపై నిఘా మరింత పెరిగిందని చెప్తున్నారు. ఆ మంత్రులు హైదరాబాద్‌లోనో.. వారికి సంబంధించిన నియోజకవర్గంలోనో ఉన్నప్పుడే కాదు, వాళ్లు ఢిల్లీ వెళ్లినప్పుడు కూడా ఈ నిఘా కొనసాగుతున్నదని సమాచారం. రాష్ట్రంలో ప్రభుత్వం మారిన తర్వాత కొన్నిరోజులు ఎలాంటి నిఘా లేకుండా చూశారు. కానీ, తర్వాత క్రమంగా నిఘా పెరుగుతూ వచ్చింది. మొదట్లో ఒకరిద్దరు మంత్రులపైనే కొన్ని అంశాలను కేంద్రీకరించి నిఘా వర్గాల ద్వారా సమాచారం సేకరించేవారు. ఆ తర్వాత దాన్ని విస్తృతపరిచారు. ఒకరి నుంచి ఇప్పుడు సుమారు ఆరుగురు మంత్రులపై నిఘా గట్టిగానే పెట్టినట్టు తెల్సింది. మంత్రులే కాదు.. పాత ప్రభుత్వంలో కీలకంగా పనిచేసిన మాజీ మంత్రులు, బీఆర్‌ఎస్ పార్టీకి సన్నిహితంగా ఉండే అధికారులపై కూడా సర్వేలెన్స్ కొనసాగుతున్నదని సమాచారం.

### 'ఫేస్ టైంలో మాట్లాడుకుందాం'

కొంతమంది మంత్రులు, ఎమ్మెల్యేలు ఇప్పుడు ఏమైనా మాట్లాడాలంటే 'ఐఫోన్ ఉందా' అని అడుగుతున్నారు. 'ఏం చెప్తామన్నా.. మాపైన కూడా నిఘా మొదలైంది. ఇదేం పద్ధతి?' అంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. 'ఎవరితోనైనా మాట్లాడాలంటే ఐఫోన్‌లోని ఫేస్‌టైమ్ యాప్ ద్వారా మాట్లాడాల్సి వస్తున్నది. అది కూడా 'నిఘా' వర్గాలు తెలుసుకోవచ్చుగానీ, కొంతలో కొంత సేఫ్‌గా ఉంటదని వాడుతున్నం. ఏదో మాట్లాడింద్రని అంటున్నరు.. ఏం మాట్లాడినమో తెలుస్తలేదని అంటున్నరు. ఇదేదో మంచిగనే ఉన్నదని ఫేస్‌టైమ్‌లోనే మాట్లాడుకుంటున్నం' అని వారు చెప్తున్నారు. సిగ్నల్, వాట్సాప్ యాప్‌లపైనా నిఘా పెట్టి మనం ఎవరెవరితో మాట్లాడుతున్నామో ఆరా తీస్తున్నారని వాపోతున్నారు. 'అన్నా.. మొన్న నువ్వు ఫలానా ఆయనతో ఇట్ల అన్నవంట.. అది అట్ల కాదు' అని ఒక నేతను ఉద్దేశించి ముఖ్యనేత ఒకరు వ్యాఖ్యానించినట్టు తెలిసింది. తాను మాట్లాడిన విషయం తనకు, ఎదుటివ్యక్తికి తప్ప మరొకరికి తెలియదని, అలాంటిది ఇట్లా అనడం దేనికి సంకేతమని ఆ నేత వాపోతున్నాడు. ఇదే విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వంలో చక్రం తిప్పుతున్న ఓ నిఘా అధికారి దృష్టికి కూడా తీసుకెళ్లగా.. ఆయన ఒక నవ్వు నవ్వి.. 'అది నా డ్యూటీయే కదన్నా. మీకు తెలియనది కాదుకదా' అని అన్నట్టు తెలిసింది.

### ఢిల్లీలో ప్రత్యేక వ్యవస్థ

రాష్ట్ర నిఘా అధికారులకు ఇప్పుడు ఢిల్లీలో చేతినిండా పని దొరికింది. పార్టీ అధిష్ఠానం వద్దకు ఎవరెవరు వెళ్తున్నారు.. ఎవరెవరు ఎవరిని కలుస్తున్నారనే దానిపై ఎక్కువ దృష్టిపెడుతున్నట్టు తెలిసింది. ఇటీవల ఒక కీలక మంత్రి ఢిల్లీకి వెళ్లారు. రాష్ట్రంలో జరుగుతున్న పరిస్థితులపై ఆయన అధిష్ఠానానికి నివేదిక ఇచ్చారు. ఆ నివేదిక ఆధారంగా అధిష్ఠానం పోచారం శ్రీనివాస్‌రెడ్డి, గుత్తా అమిత్ రెడ్డిలకు సంబంధించిన నామినేటెడ్ పదవులను ఆపేసింది. ఈ విషయం నిఘా వర్గాల ద్వారా ముందే పసిగట్టిన ముఖ్యనేత హడావుడిగా ఢిల్లీకి వెళ్లి తన వాదన వినిపించే ప్రయత్నం చేశారు. అధిష్ఠానం తనకు ఇలాంటి విషయంలో సహకరించాలని, అయితేనే పార్టీని బలోపేతం చేయగలనని ఆయన చెప్పినట్టు తెలిసింది. ఢిల్లీ పెద్దల్లో కీలకమైన కేసీ వేణుగోపాల్‌ను కలిసి తన పరువుపోతున్నదని కూడా అన్నట్టు సమాచారం. అయితే, అధిష్ఠానం ఆ ముఖ్యనేతను పట్టించుకోలేదు.

### నేతలకు కౌంటర్‌గా కథనాలు

ఫలానా నాయకుడు.. ఫలానా అంశంపై పార్టీ అధిష్ఠానం వద్దకు వెళ్తున్నాడంటూ నిఘా వర్గాల నుంచి సమాచారం అందగానే.. తనకు వ్యతిరేకంగా పనిచేస్తున్న వారిపై మీడియా, సోషల్ మీడియాలో సదరు ముఖ్యనేత కథనాలను రాయిస్తున్నట్టు ప్రచారం జరుగుతున్నది. ఈ విషయంలో పార్టీ నేతలు ఆయనపై గుర్రుగా ఉన్నారు. కొంతమంది పార్టీ నేతలకు వ్యతిరేకంగా గతంలోనూ సోషల్ మీడియాలో పోస్టులు పెట్టించిన చరిత్ర ఆ ముఖ్యనేతకు ఉన్నది. తనను కాదని ఎవరైనా ఢిల్లీ పెద్దలను కలిసేందుకు ప్రయత్నిస్తే.. రెండు కండ్ల సిద్ధాంతంతో పనిచేసే ఓ మీడియా సంస్థకు చెందిన పత్రిక, టీవీ చానల్‌లో ఆ మంత్రి లేదా ఆ నేతకు వ్యతిరేకంగా కథనాలు వచ్చేస్తాయి. సోషల్ మీడియాలో ట్రోలింగ్ మొదలవుతుంది. విషయం ఆ మంత్రి లేదా ఆ నేతకు అర్థమయ్యేలా చేస్తారు. ఒకరిద్దరు కీలక మంత్రులు ఈ విషయాన్ని కూడా పార్టీ అధిష్ఠానం వద్దకు తీసుకెళ్లారని, తమపై వస్తున్న పత్రికల కథనాలు, సోషల్ మీడియా ట్రోలింగ్‌పై వారు తమ నిరసన తెలిపారని

## ఎల్లుండి నుంచి బీజేపీ సభ్యత్వ నమోదు

### 50 లక్షల సభ్యత్వాలు టార్గెట్




బీజేపీ జాతీయ నాయకత్వం సభ్యత్వ నమోదు ప్రక్రియను ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంది. రాష్ట్రంలో 50 లక్షల సభ్యత్వాలను టార్గెట్‌గా పెట్టుకుంది.సభ్యత్వ నమోదు కార్యక్రమానికి ఈ నెల 8వ తేదీన శ్రీకారం చుట్టనుంది. ఈ నెల 2 నుంచే మెంబర్‌షిప్ డ్రైవ్‌ను చేపట్టాల్సి ఉండగా, రాష్ట్రంలో భారీ వర్షాల నేపథ్యంలో రాష్ట్ర నాయకత్వం వాయిదా వేసింది. తొలిరోజు నాంపల్లిలోని బీజేపీ రాష్ట్ర ఆఫీసులో పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి మెంబర్‌షిప్ డ్రైవ్‌ను ప్రారంభిస్తారు. 9, 10 తేదీల్లో అన్ని జిల్లాకేంద్రాల్లో మొదలుపెట్టనున్నారు. ఈ నెల 11 నుంచి 25 వరకు రాష్ట్రవ్యాప్తంగా మెంబర్‌షిప్ డ్రైవ్ కొనసాగనుంది. ప్రతి పోలింగ్ బూత్‌లో 200 మంది సభ్యత్వాలను లక్ష్యంగా బీజేపీ పెట్టుకుంది.ఈ ప్రక్రియ మొత్తం ఆన్‌లైన్‌లోనే చేపట్టనుంది. ఈ నెల 25న సభ్యత్వ నమోదు కార్యక్రమంపై రాష్ట్ర నాయకత్వం సమీక్ష నిర్వహించనుంది. అక్టోబర్ 1వ తేదీ నుంచి క్రియాశీల సభ్యత్వ నమోదు ప్రక్రియను ప్రారంభించనుంది. క్రియాశీల సభ్యత్వంలో మొత్తం 50 వేల సభ్యత్వాలను చేపట్టాలని పార్టీ టార్గెట్‌గా పెట్టుకుంది. అక్టోబర్ 1వ తేదీ నుంచి 15 వరకు ఈ ప్రక్రియ కొనసాగనుంది. సభ్యత్వ నమోదుకు మొత్తం 7 వేల శక్తి కేంద్రాలను ఏర్పాటు చేసినట్టు పార్టీ వెల్లడించింది. సభ్యత్వ నమోదుపై పార్టీ రాష్ట్ర ఆఫీసులో రాష్ట్ర ఇన్‌చార్జి సునీల్ బన్సల్, సహ ఇన్‌చార్జి చంద్రశేఖర్ తివారీ జిల్లా అధ్యక్షులు, మెంబర్‌షిప్ ప్రభారీలు, మెంబర్‌షిప్ స్టేట్ కమిటీ సభ్యులకు దిశానిర్దేశం చేశారు.

## డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌కు వైరల్ ఫీవర్


### అయినా వరద పరిస్థితిపై వరుసగా సమీక్షలు




ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ వైరల్ జ్వరం, తీవ్రమైన దగ్గుతో బాధపడుతున్నారు. అస్వస్థతతో ఉన్నప్పటికీ ఆయన గురువారం ఉదయం తన నివాసంలో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనరేట్ అధికారులతో సమావేశమయ్యారు. వరద పరిస్థితిపై సమీక్షించారు. వరద నీరు తగ్గుముఖం పట్టిన ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులు వేగవంతం చేయాలని, సూపర్ క్లోరినేషన్ చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అంటు వ్యాధులు ప్రబలే ప్రమాదం, దోమల బెడద తీవ్రత ఉన్నందున పారిశుద్ధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని సూచించారు స్వచ్ఛమైన తాగు నీరు సరఫరా చేయాలని, అందుకు తగిన ఏర్పాట్లు చేసుకొంటూ నిరంతర పర్యవేక్షణ చేయాలని దిశానిర్దేశం చేశారు. అనంతరం ఏలేరు రిజర్వాయర్ కి వరద ముప్పుపై ఎప్పటికప్పుడు వివరాలు తెలుసుకుంటున్నారు. ప్రస్తుతం పవన్ కల్యాణ్ వైద్యుల సూచనలు తీసుకొంటున్నారు. పవన్ కల్యాణ్ తో పాటు ఆయన కుటుంబ సభ్యులు సైతం వైరల్ జ్వరాలతో బాధపడుతున్నారు.ఈ చిన్నారిని గుర్తు పట్టారా? క్రేజీ హీరోయిన్ కమ్ కిక్ బాక్సంఅంతకు ముందు రెండు తెలుగు రాష్ట్రాల్లోని వరద బాధితుల కోసం భారీగా విరాళం ప్రకటించారు పవన్ కల్యాణ్. ఏపీ, తెలంగాణ రాష్ట్రాలకు రూ. కోటి చొప్పున సీఎం వరద సహాయనిధికి విరాళం అందజేసిన పవన్ కల్యాణ్.. ఏపీలో వరద ప్రభావిత పంచాయతీలకు రూ. లక్ష చొప్పున ఇస్తున్నట్లు ప్రకటించారు. మొత్తం 400 పంచాయతీలకు లక్ష చొప్పున (మొత్తం రూ. 4 కోట్లు) తానే స్వయంగా విరాళం పంపిస్తానని మీడియా సమావేశంలో చెప్పుకొచ్చారు. మొత్తమ్మీద రెండు తెలుగు రాష్ట్రాల్లోని వరద బాధితుల కోసం వ్యక్తిగతంగా 6 కోట్ల విరాళం అందజేశారు పవన్ కల్యాణ్.అస్వస్థతతోనే అధికారులతో

## ఏపీని ముంచెత్తిన వరదలు..

### 33 మంది మృత్యువాత! ఎటు చూసినా కల్లోలమే



తెలుగు రాష్ట్రాల్లో భారీ వర్షాలు జన జీవనాన్ని అతలాకుతలం చేస్తున్నాయి. వరద ప్రభావిత ప్రాంతాల్లో హృదయవిదరక దృశ్యాలు కనిపిస్తున్నాయి. ముఖ్యంగా భారీ వర్షాలు వరదల వలన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటి వరకూ 33 మంది మృతి చెందారు. అత్యధికంగా ఎన్టీఆర్ జిల్లాలో 25 మంది మృతి చెందగా.. ఇద్దరు వరద నీటిలో గల్లంతయ్యారు. ఇక గుంటూరు జిల్లాలో 7 మంది మృతి చెందగా.. పల్నాడు జిల్లాలో ఒకరు మృత్యువాత పడ్డారు. లక్షల ఎకరాల్లో పంటలు వరద నీళ్లపాలైంది. రాష్ట్రంలో దాదాపు 1,69,370 ఎకరాల్లో పంట, 18,424 ఎకరాల్లో ఉద్యాన వన పంటలకు నష్టం వాటిల్లింది.రాష్ట్రంలో 2లక్షల34 వేల మంది రైతులు నష్టపోయారు. మరోవైపు ఫౌల్ట్రీ పరిస్థితి కూడా ఇదే విధంగా ఉంది. రాష్ట్రంలో పలు చోట్లు దాదాపు 60 వేల కోళ్లు మృతి చెందాయి. 275 పశువులు వరద నీళ్ల ధాటికి మరణించాయి. వరదల వలన 22 సబ్ రైల్వే స్టేషన్‌ల దెబ్బతిన్నాయి. 3,973 కిలోమీటర్ల రహదారులు దెబ్బతిన్నాయి. పలు జిల్లాల్లోని 78 చెరువులకు, కాలువలకు గండ్లు పడ్డాయి. వర్షం వరదల వలన 6,44,536 మంది నష్టపోయారు. 214 రిలీఫ్ క్యాంపుల్లో ప్రస్తుతం 45,369 మంది ఆశ్రయం పొందుతున్నారు. వరద బాధితులను ఆదుకునేందుకు 50 ఎన్‌డిఆర్‌ఎఫ్, ఎస్‌డిఆర్‌ఎఫ్ టీంలు రంగంలోకి దిగాయి. వరద ప్రభావిత ప్రాంతాల్లో సహాయం అందించేందుకు 6 హెలికాప్టర్లు పని చేస్తున్నాయి. 228 బోట్లను సిద్ధం చేశారు. 317 గజ ఈతగాళ్లను రంగంలో దింపారు. కృష్ణా నదికి లక్ష క్యూసెక్కుల నీటి ప్రవాహం వచ్చినట్లు.. తాజా అప్‌డేట్‌లో రాష్ట్ర ప్రభుత్వం వెల్లడించింది.మరో అల్పపీడనం.. ఆ ప్రాంతాల్లో భారీ వర్షాలుపశ్చిమ, వాయువ్య బంగాళాఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడింది. అల్పపీడనానికి అనుబంధంగా ఉపరితల ఆవర్తనం ఆవరించి ఉండడంతో రాష్ట్రంలో విస్తారంగా వర్షాలు పడుతాయని వాతావరణశాఖ హెచ్చరించింది. రాగల 24 గంటల్లో ఉత్తరాంధ్ర ప్రాంతంలో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురుస్తాయని వెల్లడించింది. అల్లూరి, పార్వతీపురం, ఏలూరు జిల్లాలకు ఆరెంజ్ ఎలెర్ట్‌ను జారీ చేసింది. తీరం వెంబడి 30-40 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే అవకాశం ఉన్నట్లు స్పష్టం చేసింది.

## జగన్‌కు ప్రాణహాని నిజమే

### అందుకే ఆయనకు జెడ్ ప్లస్ భద్రత

### హైకోర్టుకు సెక్యూరిటీ రివ్యూ కమిటీ నివేదిక


మాజీ సీఎం, ఎమ్మెల్యే వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ప్రాణహాని ఉందని స్టేట్ సెక్యూరిటీ రివ్యూ కమిటీ అంగీకరించింది.అందుకే జెడ్ ప్లస్ భద్రతను కొనసాగించాలని సిఫారసు చేసినట్టు తెలిపింది.2014 లో కిరణ్‌కుమార్‌రెడ్డి సీఎం పదవి నుంచి తప్పుకున్నాక ఆయనకు వై క్యాటగిరీ భద్రత ఉన్నదని హైకోర్టుకు వివరించింది. ఎమ్మెల్యేగా జగన్ 1o1 భద్రతకే అర్హులని ఎస్‌ఆర్సీ తేల్చింది. తన భద్రతను తగ్గించేశారని, అసెంబ్లీ ఎన్నికల ఫలితాలకు ముందున్న తన భద్రతను కొనసాగించేలా ప్రభుత్వానికి ఆదేశాలివ్వాలని కోరుతూ వైఎస్ జగన్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు.దీనికి కౌంటర్ హైకోర్టు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతోపాటు రాష్ట్రస్థాయి సెక్యూరిటీ రివ్యూ కమిటీని గతంలో ఆదేశించింది. ఈ మేరకు ఎస్‌ఆర్సీ తరపున ఐఎస్‌డబ్ల్యూ డీఐజీ, ఎస్పీఎస్ నచికేత్ విశ్వనాథ్ కౌంటర్ దాఖలు చేశారు. ఈ కేసులో తదుపరి విచారణను హైకోర్టు ఈ నెల 13కు వాయిదా వేసింది.




# ఆనాటి రొమాంటిక్ సీన్స్‌పై తమన్నా ఏమన్నదంటే..!

మిల్కీ బ్యూటీ తమన్నా కెరీర్ ఆరంభం నుంచి స్కిన్ షో చేస్తూ, ఒక మోస్తరు రొమాంటిక్ సీన్స్ చేస్తూ వచ్చింది. చాలా సినిమాల్లో ముద్దు సీన్లు అవసరం ఉన్నా కూడా సున్నితంగా నో చెప్పింది. అలాంటి తమన్నా తన 'జీ కర్దా' వెబ్ సిరీస్‌లో మాత్రం శృతి మించింది. హద్దులు చెరిపేస్తూ తమన్నా అందులో చేసిన సీన్స్ ఆ సమయంలో చర్చనీయాంశం అయ్యాయి. తమన్నా కెరీర్ చివరి దశకు వచ్చింది కనుక, ఇకపై ఆమె ఇండస్ట్రీలో పెద్ద స్టార్స్‌తో సినిమాలు చేసే అవకాశాలు దక్కించుకోవడం సాధ్యం కాదు కనుక ఇలాంటి పాత్రలు, ఇలాంటి సీన్స్ చేస్తుంది అంటూ చాలా మంది చాలా రకాలుగా కామెంట్స్ చేశారు. ముఖ్యంగా అందులోని బోల్డ్ సీన్స్ ను చూసి చాలా మంది షాక్ అయ్యారు. తమన్నా ఇన్నాళ్ల కెరీర్ లో ఇలాంటివి ఎప్పుడూ చేయలేదు అంటూ కొందరు ఆమెను విమర్శించారు. ఇన్నాళ్లుగా ఆమె కాపాడుకుంటూ వచ్చిన ఒక మంచి ఇమేజ్‌ను ఈ ఒక్క వెబ్ సిరీస్‌తో తమన్నా ఎందుకు పోగొట్టుకోవాల్సి వచ్చిందని చాలా మంది ఆవేదన వ్యక్తం చేశారు. అయితే తమన్నా చేసిన ఆ బోల్డ్ సీన్స్ విషయంలో కొందరి అభిప్రాయం వేరుగా ఉంది. సినిమా లేదా సిరీస్ ఏదైనా ఖచ్చితంగా ప్రేక్షకులను అలరించడం కోసం, తాము చెప్పాలి అనుకున్న కథను సరిగ్గా చెప్పడం కోసం కొన్ని సార్లు బోల్డ్ సీన్స్ ఇతర సీన్స్ ఉంటాయి. కనుక తమన్నా ఆ సీన్స్‌లో నటించడంలో తప్పు లేదని అన్నారు. అయితే ఇన్నాళ్లు ఆ వెబ్ సిరీస్, బోల్డ్ సన్నివేశాలపై స్పందించేందుకు పెద్దగా ఆసక్తి కనబర్చని మిల్కీ బ్యూటీ తమన్నా ఎట్టకేలకు స్పందించింది. తాను చేసిన పనిని కొందరు విమర్శించినా తాను మాత్రం పట్టించుకోలేదు అంది. జీ కర్దా వెబ్ సిరీస్ 2023 లో అమెజాన్ ప్రైమ్ లో స్ట్రీమింగ్ చేయబడింది. ఆ వెబ్ సిరీస్‌కి పెద్దగా హిట్ టాక్ రాలేదు. కానీ తమన్నా యొక్క బోల్డ్ సీన్స్, కొన్ని ఇతర సన్నివేశాల కారణంగా ఎక్కువ మంది చూసిన వెబ్ సిరీస్‌గా నిలిచింది. జీ కర్దా లో తాను చేసిన బోల్డ్ సీన్స్ గురించి తమన్నా స్పందించింది. ఆమె తాజా చిట్ చాట్‌లో మాట్లాడుతూ... జీ కర్దా లో వచ్చే ఆ సీన్స్ అన్నీ కూడా కథానుసారంగా వస్తూ ఉంటాయి. కొన్ని సీన్స్ యాక్షన్ బ్యాక్ డ్రాప్‌లో వస్తే, కొన్ని డాన్స్ చేస్తున్న సమయంలో వస్తాయి. కనుక అవి ప్రత్యేకంగా బోల్డ్ సీన్స్ అనడానికి ఏమీ లేదు అన్నట్లుగా తమన్నా చెప్పుకొచ్చింది. అంటే కావాలని అవి పెట్టినవి కావు అని, ఆ సీన్స్ యాక్షన్ సన్నివేశాల్లో లేదా పాటల్లో మాత్రమే వచ్చింది అన్నట్లుగా చెప్పుకొచ్చింది. తమన్నా ఈ మధ్య కాలంలో ఎక్కువగా సినిమాల్లో కనిపించడం లేదు. హీరోయిన్‌గా కంటే ఐటెం సాంగ్స్ కోసం తమన్నాను ఎక్కువగా సంప్రదించడం విశేషం. ఆమె ఐటెం సాంగ్స్ చేసిన సినిమాలు బాక్సాఫీస్ వద్ద భారీ విజయాలను సొంతం చేసుకుంటున్నాయి. దాంతో ఆమెకు బాలీవుడ్ నుంచి మొదలుకుని టాలీవుడ్ కోలీవుడ్ వరకు అన్ని భాషల్లోనూ ఐటెం సాంగ్స్ ఆఫర్లు వస్తున్నాయి. ఆచితూచి తమన్నా ఐటెం సాంగ్స్‌ను ఎంపిక చేసుకుంటుంది. హీరోయిన్స్ రేంజ్‌లో తమన్నా ఐటెం సాంగ్స్ కు పారితోషికం తీసుకుంటుంది అనే వార్తలు వస్తున్నాయి. తమన్నా ఐటెం సాంగ్స్ చేసిన సినిమాలు వందల కోట్ల వసూళ్లు నమోదు చేసిన నేపథ్యంలో ఆమెకు డిమాండ్ భారీగా పెరిగింది. అందుకే ఆమె నుంచి మరిన్ని ఐటెం సాంగ్స్ వస్తాయనే నమ్మకం ను ఫ్యాన్స్ వ్యక్తం చేస్తున్నారు. వెబ్ సిరీస్‌ల్లోనూ నటించేందుకు తమన్నా రెడీగా ఉంది. హీరోయిన్‌గా తమన్నా సినిమాలు ముందు ముందు మరింతగా తగ్గుతాయేమో అనే చర్చ కూడా నడుస్తోంది.

# ఒరిజినల్ మోనో ట్రాక్ తో శివ రానున్నాడు




టాలీవుడ్ ట్రెండ్ సెట్టర్ మూవీ 'శివ' గురించి ఎప్పుడూ ఏదో ఒక చర్చ జరుగుతూనే ఉంటుంది. నాగార్జునను టాలీవుడ్ స్టార్‌గా నిలిపిన సినిమా శివ. ఇండియన్ సినిమాకు వర్మ వంటి గొప్ప దర్శకుడిని ఇచ్చిన సినిమా శివ అనే విషయం ఎవరూ కాదనలేని సత్యం. శివ సినిమాను వర్మ ఎలా తీశాడు, ఆ సమయంలో ఆయనకు ఉన్న అనుభవం గురించి కథలు కథలుగా వీడియోలు వస్తూ ఉంటాయి. ఇక శివ సినిమాను ఎప్పుడు థియేటర్‌ల ద్వారా విడుదల చేసినా ప్రేక్షకులు ఆసక్తి చూపిస్తూ ఉంటారు. బుల్లి తెరపై వందల సార్లు టెలికాస్ట్ అయిన శివ సినిమాను ఇంకా థియేటర్ల ద్వారా రీ రిలీజ్ చేయడం కోసం ప్రయత్నాలు జరుగుతున్నాయి. త్వరలోనే శివ మరోసారి థియేటర్ల ద్వారా ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. అన్నపూర్ణ స్టూడియోకు 50 ఏళ్లు పూర్తి కాబోతున్న నేపథ్యంలో శివ సినిమాను రీ రిలీజ్ చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు స్టూడియో నుంచి అధికారికంగా ప్రకటన వచ్చింది. అంతే కాకుండా రామ్ గోపాల్ వర్మ సైతం శివ సినిమా గురించి, రీ రిలీజ్‌కి సంబంధించిన ప్లాన్ గురించి మాట్లాడాడు. ఆయన ఎక్స్ లో వీడియోను షేర్ చేశాడు. ఆ వీడియోలో వర్మ మాట్లాడుతూ ఇప్పటి వరకు ఏ ఒక్క పాత సినిమాకు వినియోగించని అత్యాధునిక ఏఐ టెక్నాలజీని ఉపయోగించి సౌండ్ ట్రాక్‌ను అద్భుతంగా మార్చినట్లుగా చెప్పుకొచ్చాడు. తప్పకుండా సినిమా ప్రేక్షకులు అద్భుతమైన అనుభూతిని పొందే విధంగా సినిమా సౌండ్ ట్రాక్ ఉంటుంది అంటూ అక్కినేని ఫ్యాన్స్‌కు మాత్రమే కాకుండా సినీ ప్రేమికులకు హామీ ఇచ్చాడు.

# రిలీజ్ కు ముందే 2 సార్లు.. వార్-2 మేకర్స్ ఎందుకిలా?




అయితే ఇప్పుడు ఆ సినిమా ట్రిమ్మింగ్స్ కోసం సోషల్ మీడియాతో సినీ వర్గాల్లో జోరుగా చర్చ సాగుతోంది. బాలీవుడ్ స్టార్ హీరో హృతిక్ రోషన్, టాలీవుడ్ ప్రముఖ కథానాయకుడు జూనియర్ ఎన్టీఆర్ లీడ్ రోల్స్ లో నటిస్తున్న మూవీ వార్-2. స్పై యాక్షన్ థ్రిల్లర్ గా రూపొందుతున్న ఆ సినిమాతోనే తారక్.. బాలీవుడ్ లోకి ఎంట్రీ ఇస్తున్నారు. స్పై యాక్షన్ థ్రిల్లర్ గా తెరకెక్కుతున్న ఆ చిత్రంలో హృతిక్ ను ఢీకొట్టే పాత్రలో కనిపించనున్నారు. యష్ రాజ్ ఫిల్మ్స్ స్పై యూనివర్స్ లో భాగంగా రూపుదిద్దుకుంటున్న వార్-2 మూవీని ప్రముఖ దర్శకుడు అయాన్ ముఖర్జీ తెరకెక్కిస్తున్నారు. ఆదిత్య చోప్రా భారీ బడ్జెట్ తో నిర్మిస్తున్నారు. ఇప్పటికే అన్ని పనులు పూర్తి చేసుకున్న ఆ సినిమా.. ఆగస్టు 14వ తేదీన గ్రాండ్ గా విడుదల కానుంది. తెలుగు, హిందీ భాషల్లో ప్రేక్షకుల ముందుకు రానుంది. అయితే ఇప్పుడు ఆ సినిమా ట్రిమ్మింగ్స్ కోసం సోషల్ మీడియాతో సినీ వర్గాల్లో జోరుగా చర్చ సాగుతోంది. తప్పనిసరి పరిస్థితుల మధ్య సెన్సార్ల మీద సెన్సార్లు చేస్తున్నారని టాక్ వినిపిస్తోంది. అసలు వార్-2 మేకర్స్ ఎందుకు అలా చేస్తున్నారోనని డిస్కస్ చేసుకుంటున్నారు. ఇంతకీ ఏం జరుగుతుందోనని అంటున్నారు. నిజానికి ఆ సినిమా రన్ టైమ్ ను 182 నిమిషాల 49 సెకన్లుగా మేకర్స్ లాక్ చేసినట్లు తెలిసింది. సెన్సార్ కూడా పూర్తి చేశారు. కానీ ఆ తర్వాత ఎందుకో తొలిసారి ట్రిమ్ చేశారు. దాదాపు తొమ్మిది నిమిషాల ఫుటేజ్ ను తొలగించారని సమాచారం. అనంతరం మరోసారి సెన్సార్ బోర్డు అధికారులకు సమర్పించారు. అప్పుడు మూవీ రన్ టైమ్ 173 నిమిషాల 24 సెకన్లుగా ఫిక్స్ అయింది. సెన్సార్ బోర్డు యూ/ఏ సర్టిఫికెట్ అందించింది. దీంతో అంతా ఓకే అయిపోయిందని అనుకున్నారు. కానీ ఇప్పుడు మరోసారి ట్రిమ్ చేసినట్లు తెలుస్తోంది. రెండు నిమిషాల సీన్స్ ను తొలగించినట్లు సమాచారం. ఇది కేవలం తెలుగు వెర్షన్ కేనని టాక్. హిందీ వెర్షన్ 173 నిమిషాల 24 సెకన్లతోనే రిలీజ్ అవుతుంది. కానీ తెలుగు వెర్షన్ 171 నిమిషాల 44 సెకన్ల రన్ టైమ్ తో రానుందని సమాచారం. కాగా.. సినిమాలో హీరోయిన్ గా కియారా అద్వానీ నటిస్తుండగా.. ఇప్పుడు తెలుగు వెర్షన్ లో ఆమెకు సంబంధించిన సీన్స్ ను కట్ చేసినట్లు తెలుస్తోంది. అలా రెండు సార్లు ట్రిమ్మింగ్స్ చేసిన మేకర్స్ కే అసలు కారణం తెలియాలి.

# ఆసక్తిగా పరదా ట్రైలర్.. అనుపమ సాహస యాత్ర కథ ఇదే




మలయాళ యంగ్ బ్యూటీ అనుపమ పరమేశ్వరన్ పరదా సినిమాతో ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సినిమాను డైరెక్టర్ ప్రవీణ్ కండ్రేగుల సోషియో డ్రామా జానర్లో తెరకెక్కిస్తున్నారు. ఆగస్టు 22న ఈ సినిమా గ్రాండ్ గా విడుదల కానుంది. ఈనేపథ్యంలోనే తాజాగా ఈ సినిమా నుంచి ట్రైలర్ ను మేకర్స్ విడుదల చేశారు. టాలీవుడ్ ఎనర్జిటిక్ స్టార్ రామ్ పోతినేని ఈ ట్రైలర్ రిలీజ్ ఈవెంట్ కు హాజరై.. వీడియో రిలీజ్ చేశారు. పల్లెటూరికి చెందిన సుబ్బు అనే అమ్మాయి పాత్రలో కనిపించనుంది. సుబ్బు ఓ సాహస యాత్రకు వెళుతుంది. హిమాలయాల క్లిష్టమైన ప్రాంతాల్లో ఉన్న ఆలయాన్ని చేరుకోవడానికి చేసే సాహసాలు, పోరాటాలను ఈ ట్రైలర్ లో చూపించారు. ఈ క్రమంలో అనుపమ తమ తన గమ్యస్థానాన్ని చేరుకోవడానికి దర్శన, సంగీతతో ఒక టీమ్ గా ఏర్పరుస్తుంది. ఆమె మాత్రం ముఖాన్ని పరదా చాటునే దాచిపెట్టుకుంటుంది. అయితే అది తన గ్రామంలోని ఆచారంగా తెలుస్తుంది. ఈ పరదా వెనుక తాను ఆచరించే కారణాలు ఉంటాయి. ఎవరు ఎంత చెప్పినా ఆమె పరదా తీయదు. అనుపమ ఆమె తన నమ్మకాలకు కట్టుబడి ఉంటుంది. ఆమె వెనుక ఆమె గ్రామం నేపథ్యమైన బలమైన కథ ఉంది. పల్లెటూరిలో ఆలయం, అమ్మవారు, ఊరి కోసం ఏదైనా చేసే జనం, సాంప్రదాయాలు, ఆచారాలు, మూఢనమ్మకాల చుట్టూనే కథ తిరుగుతున్నట్లు ట్రైలర్ చూస్తే అర్థం అవుతుంది. ట్రైలర్ చివరిలో గూస్ బంప్స్ వచ్చేలా అనుపమను కాళి దేవత రూపంలో చూపించారు. ఈ షాట్ అద్భుతంగా వచ్చింది. సినిమా అంతా గ్రామీణ నేపథ్యం, సాహస యాత్ర చుట్టూనే తిరుగుతుంది. ట్రైలర్ లో విజువల్స్ ఆకట్టుకున్నాయి. అనుపమ నటన నేచురల్ గా ఉంది. సాంకేతికంగానూ మూవీటీమ్ అదరగొట్టింది. కాగా, ఈ సినిమాకు గోపీ సుందర్ సంగీతం అందించార. దర్శకుడు కొత్త కొత్త లొకేషన్లను సినమాలో చూపించే ప్రయత్నం చేసినట్లు తెలుస్తోంది. విజయ్ డొంకాడ, శ్రీనివాసులు పి.వి, శ్రీధర్ మక్కువ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఆగస్టు 22న తెలుగు, మలయాళం రెండింటిలోనూ విడుదల కానుంది.

# బాలయ్య ప్రణాళిక 2026 నుంచి అమల్లోకా!



నటసింహ బాలకృష్ణ కెరీర్ ఆరంభంలో ఏడాది ఆరేడు సినిమాలు రిలీజ్ చేసేవారు. పాత రోజుల్లో మూడు షిఫ్టుల్లో పని చేయడంతోనే రిలీజ్ లు సాధ్యపడేది. నటసింహ బాలకృష్ణ కెరీర్ ఆరంభంలో ఏడాది ఆరేడు సినిమాలు రిలీజ్ చేసేవారు. పాత రోజుల్లో మూడు షిఫ్టుల్లో పని చేయడంతోనే రిలీజ్ లు సాధ్యపడేది. కాలక్రమంలో మూడు షిఫ్టుల ట్రెండ్ అన్న ది సీనియ ర్లతోనే ముగిసిపోయింది. ఇక ఆరు సినిమల రిలీజ్ సంగతైతే? ఇప్పటి జనరేషన్ యువత కైతే తెలియనే తెలియదు. ఏడాదికి ఒక సినిమా రిలీజ్ చేయడమే కానా కష్టంగా మారిన రోజులివి. స్టార్ హీరోలంతా ఇలా సినిమాలు చేయడం వల్ల ఇండస్ట్రీకి తీవ్ర నష్టం వాటిల్లుతుంది. ఈ విషయంలో హీరోలు కూడా మారాలని చాలా సందర్భాల్లో అనుకున్నారు. ఏడాదికి నాలుగు సినిమాలు: బహిరంగ ప్రకటనలు కూడా ఇచ్చారు. కానీ ఏ హీరో ఆచరణని అమలులోకి తీసుకురాలేదు. ప్రకటన కేవలం అక్కడికే పరిమితమైంది. ఏడాదికి ఒక సినిమా రిలీజ్ చేయడం కూడా చాలా మంది హీరోలకు సాధ్య పడటం లేదు. కొంతలో కొంతైనా సీనియర్ హీరోలు చిరంజీవి, బాలకృష్ణ, నాగార్జున, వెంకటేష్ లాంటి వారే ఉత్తమంగా కనిపిస్తున్నారు. వీలైనంత వేగంగా షూటింగ్ లు పూర్తి చేసి సినిమాలు రిలీజ్ చేయ గల్గుతు న్నారు. మిగతా హీరోలు కూడా ఏడాదికి రెండు సినిమాలైనా రిలీజ్ చేయయగల్గితే పరిశ్రమకు కలిసొస్తుందని...నిర్మాతకు లాభదాయకంగా ఉంటుందని భావించినా అది జరగడం లేదు. బాలయ్య పాన్ ఇండియా సినిమా: దీనికి సంబంధించి నిర్మాతల సంఘం హీరోలతో పలు భేటీలు నిర్వహించినా? అది అక్కడికే పరిమి త మైంది. హీరో ఒక సినిమాకు డేట్లు కేటాయించిన తర్వాత మరో సినిమాకు కాల్షీట్లు ఇచ్చే పరిస్థితి లేకుండా పోతుంది. పాన్ ఇండియా మోజులో పడిన తర్వాత సన్నివేశం పూర్తి భిన్నంగా ఉంది. ఆ సినిమా కోసమే సంవత్సరాల పాటు పని చేస్తున్నారు. మొదలైన పాన్ ఇండియా సినిమా రిలీజ్ అయ్యే వరకూ మరో సిని మాకు కమిట్ అయ్యే పరిస్థితి లేకుండా పోతుంది. 'అఖండ 2' తో బాలకృష్ణ కూడా పాన్ ఇండియా మార్కెట్ లోకి అడుగు పెడుతున్నారు. పాన్ ఇండియాలో భారీ ఎత్తున రిలీజ్ అవుతుంది. అలాగని బాలయ్య ఈ సినిమాకే బాండ్ అవ్వలేదు. ఈ సినిమా సెట్స్ లో ఉండగానే కొత్త కథలు వింటూ వాటిని ఒకే చేస్తున్నారు. అతి త్వరలోనే గోపీచంద్ మలినేనితో బాలయ్య కొత్త ప్రాజెక్ట్ మొదలవుతుంది. ఇంతలోనే బాలయ్య మరో సంచలన నిర్ణయం కూడా తీసుకున్నారు. ఏడాదికి నాలుగు సినిమాలైనా నిర్మా లను దృష్టిలో పెట్టుకుని పనిచేయాలని భావిస్తున్నారు. అనుపమ సాహస యాత్ర కథ ఇదే అభిమానులకు గుడ్ న్యూస్: ఇటీవల కొంత మంది నిర్మాతలు ఆయన్ని కలిసి ఇండస్ట్రీ సమస్యలు సహా తాజా పరిస్థితిని వివరించారు. దీంతో బాలయ్య కూడా సినిమాలు చేసే విధానం మార్చుకోవాలని నిర్ణయించుకున్నారు. ఈ క్రమంలోనే నాలుగు సినిమాల అంశాన్ని వారి వద్ద ప్రస్తావించడంతో విషయం వెలుగులోకి వచ్చింది. బాలయ్య అంటే మాటకే పరిమితం చేయరు. ఇచ్చిన మాటకు కట్టుబడి పని చేస్తారు. ఇచ్చిన మాటను వచ్చే ఏడాది నుంచే అమలులోకి తీసుకు రావాలనుకుంటున్నారుట. ఇది నందమూరి అభిమానులకు మంచి శుభవార్తే.

# ఐదేళ్ల పూజా ఎదురుచూపులకు తెర..!



ఒక లైలా కోసం సినిమాతో టాలీవుడ్‌లో అడుగు పెట్టిన పూజా హెగ్డే ఆ వెంటనే వరుణ్ తేజ్ నటించిన 'ముకుంద' సినిమాలోనూ నటించింది. రెండు సినిమాలు ఒక మోస్తరుగానే ఆడటంతో టాలీవుడ్‌లో ఈమె నిలదొక్కుకుంటుందా అనే అనుమానాలు వ్యక్తం అయ్యాయి. అయితే లక్కీగా అల్లు అర్జున్ హీరోగా హరీష్ శంకర్ దర్శకత్వంలో వచ్చిన 'డీజే' సినిమాలో హీరోయిన్‌గా నటించే అవకాశం దక్కించుకుంది. మొదటి రెండు సినిమాలతో పోల్చితే పూర్తి విరుద్ధంగా డీజే సినిమాలో హాట్ లుక్ లో కనిపించి సర్‌ప్రైజ్ చేసింది. స్కిన్ షో చేయడం ద్వారా పూజా హెగ్డే కి ఒక్కసారిగా పాపులారిటీ దక్కింది. టాలీవుడ్‌లో మోస్ట్ బ్యూటీఫుల్ హీరోయిన్‌గా కూడా పూజా హెగ్డే నిలిచింది. టాలీవుడ్ టాప్ స్టార్ హీరోలకు మోస్ట్ వాంటెడ్ హీరోయిన్‌గా నిలిచింది. రంగస్థలం సినిమాలో ప్రత్యేక పాటలో కనిపించడంతో పాటు, ఎన్టీఆర్ సినిమాలో అరవింద సమేత సినిమాలో నటించడం ద్వారా వార్తల్లో నిలిచింది. ఆ వెంటనే హిందీ సినిమాలోనూ ఛాన్స్ దక్కించుకుంది. ఒకానొక సమయంలో స్టార్ హీరోల సినిమాలకు సైతం డేట్లు ఇవ్వలేనంత బిజీగా పూజా హెగ్డే బిజీ బిజీగా సినిమాలు చేసింది. అంతటి క్రేజ్ ను దక్కించుకున్న పూజా హెగ్డే గత ఐదు సంవత్సరాల్లో ఆశించిన స్థాయిలో ఆఫర్లు దక్కించుకోలేక పోతుంది. టాలీవుడ్‌లో ఈమె సినిమాలు చేయలేక పోయింది. ఈమె చేసిన సినిమాలు బ్యాక్ టు బ్యాక్ విఫలం కావడంతో తప్పనిసరి పరిస్థితుల్లో ఇతర భాషల్లో ప్రయత్నాలు చేయడం మొదలు పెట్టింది. అక్కడి సినిమాలు కూడా పూజా హెగ్డేకి అంతగా స్టార్‌డం తెచ్చి పెట్టలేదు.

%Editor, Printed, Published and Owned by RACHAKONDACHANDRASEKHAR RAO%, »»%HNO-14-15/3, INDIRA GANDHI NAGAR, VELDURTHI, VELDURTHI MANDAL, KURNOOL DIST, ANDHRAPRADESH..RNI APTEL/2023/88231 Printed at SK PUBLICATIONS, S.NO-46-683-A. BUDHAWARA PETA, KURNOOL DIST-518002, AP . E-mail: yuvatharamtelugudaily@gmail.com, Cell: +9199899 24749.